# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

సంపుటి - 3 సంచిక - 09 కృష్ణా/విజయవాడ సెప్టెంబర్ - 2022 పేజీలు - 28 రూ.15.00





విద్యాశాఖ మంత్రితో చర్చలలో యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు



విద్యాశాఖ మంత్రికి యుటియఫ్ ప్రాతినిధ్యం



విద్యాశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శికి యుటియఫ్ ప్రాతినిధ్యం



విద్యాశాఖమంత్రికి ఫ్యాప్టో ప్రాతినిధ్యం



ఉపాధ్యాయులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని
డిజిపికి ఎమ్మెల్సీల ప్రాతినిధ్యం



ఉపాధ్యాయుల సమస్యలపై జాయింట్ డైరెక్టర్‌కు ప్రాతినిధ్యం



ఫ్యామిలీ పెన్షన్ మంజూరుపై ఆర్థికశాఖ మంత్రికి యుటియఫ్ ప్రాతినిధ్యం



మంత్రుల కమిటీతో ఉపాధ్యాయ సంఘాల చర్చలు

# ఐక్యఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

## సంపాదక వర్గం

**పి.బాబురెడ్డి**
ప్రధాన సంపాదకులు

**సంపాదకవర్గ సభ్యులు**

కె.ఎస్.ఎస్.ప్రసాద్
నక్కా వెంకటేశ్వర్లు
కె.సంజీవరెడ్డి
కె.వెంకటేశ్వర్లు
ఎం. లలితశ్రీ


### ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం-అంతర్జాతీయం | - 4 |
| అంతర్జాతీయ లెక్కల్లో కానరాని ...... | - 05 |
| గ్యారంటీ పెన్షన్ స్కీమ్ 2.0 | - 07 |
| కావాల్సింది లౌకిక, ప్రజాతంత్ర భారతం | - 09 |
| అంగన్వాడీల విలీనం వద్దు | - 10 |
| మున్సిపల్ టీచర్ల రాష్ట్ర సదస్సు | - 11 |
| ప్రశ్నోత్తరాలు | - 13 |
| వివిధ సమస్యలపై ప్రాతినిధ్యాలు | - 14 |
| కథలోంచి భాష నేర్పడం ఎలా? | - 15 |
| ఇహెచ్ఎస్ కార్డుల ద్వారా వైద్యం ఏదీ? | - 16 |
| వజ్రోత్సవ వేళ మన దేశ విద్యారంగ పరిస్థితి | - 17 |
| సదస్సులు - సమావేశాలు | - 19 |
| నిరసన కార్యక్రమాలు | - 22 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 24 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా | : | ` 1250-00 |
| 5 సం॥ చందా | : | ` 650-00 |
| 2 సం॥ చందా | : | ` 275-00 |
| సం॥ చందా | : | ` 150-00 |
| విడిప్రతి | : | ` 15-00 |

**Union Bank Online**
**A/c No. 346402010025027**
**IFSC Code : UBIN0534641**



**ఐక్యఉపాధ్యాయ**
యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2973763
MobileNo. : 9494112533
Website : www.aputf.org
E-mail : ikyopadhyaya1975@gmail.com


# ఉపాధ్యాయులపై నిర్బంధకాండ

పోరాడి సాధించుకున్న పెన్షన్ రద్దుచేసి ఉద్యోగుల జీవితాల్లో చీకటి నింపిన సిపిఎస్ విధానం ఈ రాష్ట్రంలో అమలు చేసిన రోజు సెప్టెంబర్ 1వ తేదీ.

ఈ సందర్భంగా సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని ఉద్యోగ ఉపాధ్యాయులు తలపెట్టిన ఆందోళనల పై ప్రభుత్వం చరిత్రలో ఎన్నడూ కనీ వినీ ఎరుగని రీతిలో నిర్బంధం ప్రయోగించింది.

అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని మాట ఇచ్చి తప్పిన ప్రభుత్వ చర్యలకు నిరసనగా రాష్ట్రంలో ఉద్యమాలు ఊపందుకున్నాయి.

ఏప్రిల్ నెలలో యుటిఎఫ్ చేపట్టిన బైక్ ర్యాలీ, చలో సీఎం కార్యాలయం కార్యక్రమాన్ని పోలీసులు నిర్బంధంతో అణచివేసే ప్రయత్నం చేశారు. సెప్టెంబర్ 1వ తేదీన విద్రోహ దినంగా పాటిస్తూ సంఘాలు ఇచ్చిన పిలుపుపై మరోమారు పోలీసులు విశ్వరూపం చూపారు. రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు ఉపాధ్యాయుల ఇళ్ల వద్దకు, పాఠశాలల వద్దకు వెళ్లి ఉద్యమాల్లో పాల్గొన్న రాదని బెదిరించడం, విజయవాడకి వెళ్లబోమని రాతపూర్వకంగా ఇవ్వాలని, బైండోవర్ కేసులు, లక్షల రూపాయల పూచీకత్తు లతో సెక్యూరిటీ బాండ్లు రాయించుకోవడం, ఎఫ్ఐఆర్ లు నమోదు చేసి కేసులు పెట్టడం, ముఖ్యమంత్రి ఇంటిపై దొమ్మీకి వెళుతున్నారని తప్పుడు ఆరోపణలతో నోటీసులు ఇవ్వడం, విజయవాడలో పోలీసుల కవాతు, ప్రైవేటు లాడ్జిలు వారికి నోటీసులు ఇవ్వడం రాష్ట్రంలో ఒక యుద్ధవాతావరణం సృష్టించారు.

ఎన్నికల ముందు హామీ ఇచ్చి అప్పుడు తొందరపడ్డాం, తెలియక చెప్పాం, సిపిఎస్ రద్దు చేస్తే కేంద్రం బోల్టులు బిగిస్తుంది అని చెప్పడం ఈ ప్రభుత్వానికి సి పి ఎస్ రద్దు చేసే ఆలోచన లేదని తెలుపుతోంది. ప్రత్యామ్నాయంగా (జిపిఎస్) గ్యారెంటీ పెన్షన్ పథకాన్ని ప్రతిపాదించి కొత్త చర్చకు తెరతీశారు. ఇది ఉద్యమాలను పక్కదోవ పట్టించడమే.

నయా ఉదారవాద విధానాలు, ప్రపంచ బ్యాంకు సంస్కరణలకు తలొగ్గిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం సిపిఎస్‌ను తీసుకొని రాగా 2004 సెప్టెంబర్ 1వ తేదీన వైయస్సార్ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మన రాష్ట్రంలో అమలు చేసింది. సిపిఎస్ ఉద్యమాల ప్రభావంతో దేశంలో రాజస్థాన్, ఛత్తీస్ ఘడ్ ప్రభుత్వాలు సి పి ఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ అమలు చేయగా మరికొన్ని రాష్ట్రాలు అదే దిశలో వెళుతున్నాయి.

మేనిఫెస్టోని బైబిల్ ,ఖురాన్, భగవద్గీత గా పేర్కొనే మన రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేయడం సాధ్యం కాదనే విధంగా మాట్లాడుతోంది. జిపిఎస్ ప్రతిపాదనలు విరమించుకుని ఇచ్చిన హామీలను నిలబెట్టుకొని పాత పెన్షన్ అమలు చేయాలి. సమస్యలపై నిరసన తెలపడం రాజ్యాంగం ఇచ్చిన హక్కు. ఆ హక్కుని అణిచివేయడం రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుంది.

ఉద్యమాలను అణచి వేసే విధానాలు మానుకొని సంఘాలతో చర్చించి ఇచ్చిన హామీ మేరకు ఓపిఎస్ అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ఓ.పి.ఎస్. సాధించుకునే వరకు ఉపాధ్యాయులు కూడా ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలి.

PRINTED AND PUBLISHED BY **POKKIREDDI BABU REDDY**, ON BEHALF OF A. P.UNITED TEACHERS FEDERATION, PRINTED AT PRAJASAKTI PRINTERS&PUBLISHERS PVT LTD, D.NO.27-30-4, AKULAVARI STREET, GOVERNERPET, VIJAYAWADA- 520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT A. P.UNITED TEACHERS FEDERATION, 27-31-11, PALAPARTHIVARI VEEDHI, GOVERNERPET, VIJAYAWADA.520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. **EDITOR : T.S.L.N.MALLESWRA RAO.**

# జాతీయం అంతర్జాతీయం

### ప్రతి 150మందిలో ఒకరు ఆధునిక బానిసత్వంలో!

దాదాపు ప్రతి 150మందిలో ఒకరు అంటే ప్రపంచవ్యాప్తంగా ఐదు కోట్ల మంది ప్రజలు ఆధునిక బానిసత్వంలో మగ్గుతున్నారని ఐక్యరాజ్య సమితి పేర్కొంది. వీరు బలవంతంగా పనిలోకి లేదా బలవంతపు వివాహ బంధంలోకి అడుగిడుతున్నారని తెలిపింది. అన్ని రూపాల్లోని ఆధునిక బానిసత్వాన్ని 2030కల్లా తుడిచిపెట్టాలని ఐక్యరాజ్య సమితి లక్ష్యంగా పెట్టుకుంది. 2016-2021మధ్య కాలంలో ఇలా బలవంతపు పని లేదా బలవంతపు వివాహంలోకి అడుగిడేవారి సంఖ్య ఏకంగా కోటి పెరిగిందని ఐక్యరాజ్య సమితి సంస్థలు నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైంది.

### నిస్వార్థంగా సేవలందిస్తా!!... బ్రిటన్ రాజు

బ్రిటన్ రాజుగా చార్లెస్-3 మొదటిసారిగా పార్లమెంట్‌లో సెప్టెంబర్ 8న ప్రసంగించారు. నిస్వార్థపు సేవకు నిలువెత్తు రూపం తన తల్లి ఎలిజబెత్-2అని, ఆమె అడుగుజాడల్లోనే తానూ నడుస్తానని ఆయన ప్రతిన చేశారు. ఎంతో విలువైన, రాజ్యాంగబద్ధమైన పాలనా సూత్రాలను పరిరక్షిస్తానని హామీ ఇచ్చారు. మన ప్రజాస్వామ్యానికి సజీవమైన సాక్ష్యం, పార్లమెంట్ అనిఆయన అభివర్ణించారు. కొత్త రాజుకుతాము విధేయంగా వుంటామని పార్లమెంట్ సభ్యులందరూ ప్రతిన చేశారు.

### అరెస్టులు భావప్రకటనా స్వేచ్ఛను అడ్డుకోవడమే.. హక్కుల కార్యకర్తలు

బ్రిటన్ రాజరిక వ్యవస్థను సవాలు చేస్తున్న హక్కుల కార్యకర్తలు, పౌర హక్కుల సంఘాలపై బ్రిటన్ పోలీసులు వ్యవహరించిన తీరుపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తాయి. భావప్రకటనా స్వేచ్ఛ, వాక్ స్వాతంత్ర్యాన్ని అణచివేసేందుకు పోలీసులు తమ విస్తృత అధికారాలను భారీ స్థాయిలో, శిక్షార్హమైన రీతిలో అమలు చేయడం ఆందోళన కలిగిస్తోందని పౌర హక్కుల సంఘం లిబర్టీ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. భావప్రకటనా స్వేచ్ఛ అనేది రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని లిబర్టీ ప్రతినిధి గ్రాహం స్మిత్ పేర్కొన్నారు. చర్చ లేదా ప్రజల సమ్మతి లేకండా నియమించబడిన రాజుపై మీడియా మండిపడుతున్నప్పటికీ .. పోలీసులు అరెస్టులకు పాల్పడటం సరికాదని అన్నారు. నిరసనలను అడ్డుకునేందుకు, అణచివేసేందుకు పోలీసులకు విశిష్ట అధికారాలను కల్పించే వివాదాస్పద లా అండ్ ఆర్డర్ బిల్లును బ్రిటన్ ప్రభుత్వం ఆమోదించడం గమనార్హం.

### భారతీయ - అమెరికన్ చట్టసభ్యురాలికి బెదిరింపులు

అమెరికాలో స్థిరపడిన భారత సంతతికి చెందిన వారిపై జాత్యాహంకార ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి.ప్రమీల జయపాల్ మొట్టమొదటి భారతీయ- అమెరికన్ చట్టసభ్యురాలు. డెమొక్రటిక్ పార్టీకి చెందిన ఆమె హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌లో సియాటెల్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.తిరిగి భారత్‌కు వెళ్లిపోవాలంటూ ఓ వ్యక్తి పరుష పదజాలంతో దూషిస్తోన్న ఆడియో క్లిప్‌లను ఆమె ట్విటర్ వేదికగా షేర్ చేశారు.ఇలాంటి దుశ్చర్యలకు ఆధారంగా నిలిచే జాత్యహంకారం, లింగ వివక్షనూ సహించేది లేదు" అని ఆమె పేర్కొన్నారు.

### స్త్రీపురుషుల మధ్య సంపాదనలో 98%వ్యత్యాసం



ఎస్.పి.మనోహర్ కుమార్
రాష్ట్ర కార్యదర్శి

భారత్‌లో లింగ వివక్ష కారణంగా ఉపాధికల్పనలో పురుషులకు, స్త్రీలకు మధ్య తేడా 98 శాతం ఉన్నట్లు ఓ నివేదిక తెలిపింది. 'ఇండియా డిస్క్రిమినేషన్ రిపోర్ట్ -2022' పేరుతో ఆక్స్‌ఫామ్ ఇండియా భారత్‌లో శ్రామిక రంగంలో స్త్రీలు అడుగడుగునా ఎదుర్కొంటున్న వివక్షతను వెల్లడించింది. 2004-05 నుండి 2019-20 వరకు ఉపాధి కల్పన, కార్మిక రంగంపై ప్రభుత్వం అందించిన సమాచారం ఆధారంగా ఈ నివేదికను రూపొందించింది. పురుషులతో సమానంగా విద్యార్హతలు, నైపుణ్యం, అనుభవం ఉన్నప్పటికీ సామాజిక పరిస్థితులు, యజమానుల పక్షపాతం కారణంగా శ్రామిక రంగంలో స్త్రీలు వివక్షకు గురవుతున్నారని తెలిపింది.

### జడ్జీల వయోపరిమితి పెంచాలి.. బార్ కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం

న్యాయమూర్తుల పదవీ విరమణ వయస్సు పెంచాలని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బిసిఐ) కోరింది. హైకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయస్సు 65 ఏళ్లకు, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయస్సు 67 ఏళ్లకు పెంచాలని ప్రతిపాదించింది. ఇందుకు తక్షణమే రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేసింది.

తొలినాళ్లలో హైకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయసు 60 ఏళ్లకే పరిమితం కాగా, 1963 అక్టోబర్ నుంచి 62 ఏళ్లకు పెంచారు. ఈ వయసును 65 ఏళ్లకు పెంచే ఉద్దేశంతో 2010 ఆగస్టు 25న లోక్‌సభలో 115వ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. అయితే, ఆ బిల్లు ఆమోదం కాలేదు. ఆలోపు 15వ లోక్‌సభ పదవీకాలం ముగిసిపోయింది.

### వచ్చే ఏడాది జి20 సమావేశానికి భారత్ ఆతిథ్యం

వచ్చే ఏడాదిలో జరిగే జి20 శిఖరాగ్ర సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. న్యూఢిల్లీలో 2023 సెప్టెంబరు 9, 10 తేదీల్లో ఈ సమావేశాలు జరగనున్నాయి. అలాగే ఈ ఏడాది డిసెంబరు 1 నుంచి 2023 నవంబర్ 30 వరకూ దేశవ్యాప్తంగా 200కు పైగా జి20కు సంబంధించిన సమావేశాలు జరగనున్నాయి. మహిళా సాధికారత, డిజిటల్ పబ్లిక్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఆరోగ్యం, వ్యవసాయం, విద్య, సంస్కృతి, పర్యాటకం, క్లైమాట్ ఫైనాన్సింగ్, సర్క్యులర్ ఎకనామీ, ప్రపంచ ఆహార భద్రత, ఇంధన భద్రత, గ్రీన్ హైడ్రోజన్, విపత్తు నష్టాల తగ్గింపు, ఆర్థిక నేరాలకు వ్యతిరేకంగా పోరాటం... వంటి అంశాలపై చర్చలు ఉంటాయి.

### రెబల్ స్టార్ , కేంద్ర మాజీ మంత్రి కృష్ణంరాజు మృతి

సీనియర్ నటుడు, కేంద్ర మాజీ మంత్రి 'రెబల్ స్టార్' కృష్ణంరాజు (ఉప్పలపాటి వెంకట కృష్ణంరాజు) (83) కన్నుమూశారు. మధుమేహం, పోస్ట్ కోవిడ్, తీవ్రమైన కార్డియాక్ అరెస్ట్ రావడంతో చనిపోయినట్లు వైద్యులు చెబుతున్నారు. 1940 జనవరి 20న పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరులో కృష్ణంరాజు జన్మించారు. ఉత్తమ నటనా ప్రతిభతో 1977, 1984 సంవత్సరాల్లో నంది అవార్డులు అందుకున్నారు. 1992లో రాజకీయాల్లోకి వచ్చిన కృష్ణంరాజు కాంగ్రెస్ పార్టీ నుంచి నరసాపురం ఎంపిగా పోటీచేసి ఓడిపోయారు. తర్వాత బిజెపిలో చేరి 1998, 1999లో నరసాపురం నుంచి విజయం సాధించారు. వాజ్‌పేయి మంత్రివర్గంలో విదేశీ వ్యవహారాలు, రక్షణ శాఖ, వినియోగదారుల వ్యవహారాల సహాయ మంత్రిగా సేవలందించారు.

# అంతర్జాతీయ లెక్కల్లో కానరాని భారతీయ అన్నార్తులు

**ఆహార అభద్రత అంటే ప్రజలు తమకు ఆహారం అందుతుందో లేదో తెలియని పరిస్థితుల్లో జీవించడం. అందువలన వారు తీసుకునే ఆహారంలో పోషకాహారం లోపించే అవకాశాలు ఉంటాయి. ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, భూటాన్, మాల్దీవ్స్, ఇరాన్, నేపాల్, పాకిస్తాన్, శ్రీలంక వంటి దేశాలు తమ గణాంకాలను సమర్పించాయి. భారతదేశం ఈ అంశాలకు సంబంధించి తన దగ్గర ఉన్న గణాంకాలను అందించలేదంటున్నారు గణాంకాలను క్రోడీకరించే ఆర్థికవేత్త.**



(ఫ్రంట్‌లైన్ సౌజన్యంతో)

**టి.కె.రాజాలక్ష్మి**

ప్రపంచ వ్యాప్తంగా ఆకలి పెరుగుతున్నదని 'ఆహార, వ్యవసాయ సంస్థ' (ఎఫ్.ఎ.ఓ) సమర్పించిన తాజా నివేదిక తెలియచేస్తోంది. యునిసెఫ్, డబ్ల్యు.హెచ్.ఓ, డబ్ల్యు.ఎఫ్.పి, వ్యవసాయ అభివృద్ధి అంతర్జాతీయ ఆర్థిక సంస్థ కలిసి ప్రపంచవ్యాప్తంగా పోషకాహార లోపం ఏ మేరకు ఉందో అంచనా వేస్తాయి. 'వివిధ దేశాల ఆహార భద్రత, పోషకాహారం-2022' నివేదికలో ఒక మోస్తరు నుండి తీవ్రమైన ఆహార అభద్రతతో అల్లాడుతున్న దేశాల పేర్లున్నాయి. కానీ అందులో భారతదేశం లేదు. ముఖ్యంగా 2014-2021 మధ్య కాలంలోని గణాంకాలను ప్రచురించడాన్ని మన ప్రభుత్వం అడ్డుకుంది. అయితే, ఆహార భద్రత, పోషకాహారం గురించి వివిధ దేశాలు ఇచ్చిన నివేదికలు ఉన్నాయి. భారతదేశంలో పోషకాహార లోపం కారణంగా ఎదుగుదల లేకపోవడం, ఆహారం వృధా కావడం, పసి పిల్లలు, పెద్దలు స్థూలకాయులవడం, మహిళల్లో రక్తహీనత వగైరాలకు సంబంధించిన గణాంకాలు ఎఫ్.ఎ.ఓ దగ్గర ఉన్నాయి.

ఆహార అభద్రత అంటే ప్రజలు తమకు ఆహారం అందుతుందో లేదో తెలియని పరిస్థితుల్లో జీవించడం. అందువలన వారు తీసుకునే ఆహారంలో పోషకాహారం లోపించే అవకాశాలుంటాయి. ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, భూటాన్, మాల్దీవ్స్, ఇరాన్, నేపాల్, పాకిస్తాన్, శ్రీలంక వంటి దేశాలు తమ గణాంకాలను సమర్పించాయి. భారతదేశం ఈ అంశాలకు సంబంధించి తన దగ్గరున్న గణాంకాలను అందించలేదంటున్నారు గణాంకాలను క్రోడీకరించే ఆర్థికవేత్త.

భారతదేశం తన గణాంకాలను సమర్పించకపోయినా, ఆహార వ్యవసాయ సంస్థ దగ్గరున్న గణాంకాల సాయంతో ఒక చిన్న మెళకువను ఉపయోగించి భారతదేశంలో ఉన్న ఆహార కొరతను అంచనా వేయవచ్చు. భారతదేశాన్ని మినహాయించి (200.7 మిలియన్ల)...మొత్తం దక్షిణ ఆసియాలో (764.3 మిలియన్లు) ఒక మోస్తరు నుంచి తీవ్ర ఆహార కొరత ఎదుర్కొంటున్నట్టుగా నివేదికలోని గణాంకాలు తెలియచేస్తున్నాయి. అంటే భారతదేశంలో 563.6 మిలియన్ల ప్రజలు ఒక మోస్తరు నుంచి తీవ్ర ఆహార కొరతను ఎదుర్కొంటున్నారని అంచనాకు రావచ్చు. అంటే, 2019-2021 మధ్య కాలంలో 41 శాతం జనాభా ఆహార కొరతను ఎదుర్కొంటున్నారన్నమాట. ఇందులో తీవ్రమైన ఆహార కొరతను ఎదుర్కొంటున్న వారు 307.7 మిలియన్లు ఉంటారని అంచనా. అంటే జనాభాలో 22.4 శాతం అన్నమాట. ఈ సంఖ్య 2018-2020లో 278.3 మిలియన్లు. అదే మొత్తం దక్షిణ ఆసియాలో 324 మిలియన్ల అంటే 20.3 శాతం.

మొత్తం ఆసియాలో 2020లో ఆరోగ్యవంతమైన ఆహారం అందుబాటులో లేని వారి సంఖ్య 1891.4 మిలియన్లు. అందులో దక్షిణ ఆసియాలో సరైన ఆహారం సంపాదించుకోలేనివారు 973.3 మిలియన్లు. ఒక్క భారతదేశంలోనే 563.6 మిలియన్ల ఉన్నారంటే, మంచి పోషకాహారాన్ని పొందలేకపోతున్న వారిలో సగానికి సగం మంది మన దేశంలో ఉన్నారన్న మాట.

### ప్రపంచ ఆకలి పరిస్థితి

ప్రపంచవ్యాప్తంగా 2021లో ఆర్థిక పురోగమనం, ఆదాయాలలో పెరుగుదల ఒకేరకంగా లేకపోవడంతో ఆకలితో అలమటిస్తున్న వారి సంఖ్య పెరిగింది. తాము సమర్పించే నివేదికల ద్వారా సరైన ఆహారం అందుబాటులో లేని కింది వర్గాలకు ఆహారాన్ని అందుబాటులోకి తెచ్చే విధానాలను రూపకల్పన చేసే అవకాశం ప్రభుత్వాలకు ఉంటుంది-అని ఎఫ్.ఎ.ఓ భావిస్తున్నది.

తీవ్రమైన ఆహార కొరతగల వారి సంఖ్య 2020-2021లలో పెరిగింది. కానీ ఒక మోస్తరు ఆహార కొరత ఎదుర్కొంటున్న వారి సంఖ్య దాదాపు స్థిరంగా ఉంది. దక్షిణ ఆసియాలో కిందటేడు 260.3 మిలియన్ల మంది తీవ్రమైన ఆహార కొరతను ఎదుర్కోగా ఈ ఏడు ఆ సంఖ్య 412.9 మిలియన్లకు చేరింది. ప్రపంచం మొత్తం ఎదుర్కొంటున్న ఆహార కొరతలో సగం వాటా ఆసియా ఖండానిదే.

ఆరోగ్యవంతమైన ఆహారం అందుబాటులో ఉండాలంటే, పోషకాహార ధరలు ప్రజలకు అందుబాటులో ఉండాలి. ప్రజల ఆదాయాలకు అనుగుణంగా ఉండాలి. పోషకాహారం ఉన్న ఆహార పదార్థాలు ఎక్కువగా అందుబాటులో ఉండాలి. ఆకలిని అదుపు చేయడంలో, ఆహార భద్రత కల్పించడంలో, పోషకాహారాలు అందించడంలో ప్రపంచం వెనకడుగేస్తోందంటున్నాయి యునైటెడ్ నేషన్స్ సంస్థలు. ఈ సంక్షోభానికి కారణం-ఘర్షణలు, ఆర్థిక ఒడిదుడుకులు, పర్యావరణ సమతుల్యత లోపించడంతో పాటుగా పోషకాహార ధరలు పెరుగుతుండడం. అందువలన అనేక దేశాలు 2030 నాటికి ఆహారంలో స్థిరమైన అభివృద్ధి సాధించాలనే తమ లక్ష్యాన్ని సాధించడం కష్టమవుతుంది-అంటున్నాయి నివేదికలు.

తామిచ్చిన నివేదిక ఆధారం చేసుకుని ప్రభుత్వాలు తమ ఆహార వ్యవసాయ విధానాలలో ఎలా జోక్యం చేసుకుంటాయో తెలుసుకుంటుంది నివేదిక. ఇందులో అత్యంత కీలకమైన అంశం ఏమిటంటే తమ బడ్జెట్లలో పోషకాహారాల ధరలు తగ్గించే విధంగా కేటాయింపులు పెంచడం. కరోనా మహమ్మారి వ్యాపించడం వలన

తమ ఆర్థిక వనరులలో కోతలు పడినప్పటికీ ఈ కేటాయింపులు పెంచాలని తాత్పర్యం.

ప్రపంచ ఆహార వ్యవస్థ ఎంత అసమానంగా, బలహీనంగా ఉందో కరోనా కారణంగా బయటపడింది. దీనికి ఉక్రెయిన్ యుద్ధం తోడయ్యింది. ఆహార సరఫరాలకు అడ్డంకులు ఏర్పడ్డాయి. ధరలు అదుపు తప్పాయి. అయితే, ఈ పరిమితమైన వనరులను ఉప యోగించి కూడా ప్రభుత్వాలు ప్రజలకు ఆహారాన్ని అందించడంలో, వ్యవసాయాన్ని పునరుద్ధరించడంలో సమత్వాన్ని, స్థిరత్వాన్ని సాధించే అవకాశాలు ఉన్నాయి. ఈ నివేదిక పప్పుధాన్యాలు, గింజలు, పళ్ళు, కూరగాయలు, ఇతర బలవర్ధక ఆహారాలు బదులుగా ధాన్యం పండించడానికి ప్రాధాన్యత ఇస్తున్నట్టు కూడా తెలియచేసింది. ధాన్యాల వినియోగం వలన తీసుకునే క్యాలరీలు పెరగవచ్చు గాని, సమతుల ఆహారం పొందే అవకాశం ఉండదు.

పోషకాహార లోపం 2015 నుంచి 2019 వరకు స్థిరంగా ఉంది. 2019లో నమోదైన 8 శాతం నుంచి 2020లో ఒక్కసారిగా 9.3 శాతానికి పెరిగిపోయింది. 2030 నాటికి ప్రపంచ జనాభాలో 630 మిలియన్ల అంటే దాదాపు 8 శాతం ప్రజలు ఆకలితో అలమటిస్తారని అంచనా.

### దక్షిణ ఆసియాలో పోషకాహార లోపం

ఆసియాలో 424.5 మిలియన్ల మంది పోషకాహార లోపంతో బాధపడుతుండగా ఒక్క దక్షిణ ఆసియాలో 331.6 మిలియన్ల మంది ఉన్నారు. ఇది ప్రపంచంలోనే అత్యధిక పోషకాహార లోపం గల ప్రాంతం. 2019లో 13.2 శాతం ఉండగా 2020కి 15.9 శాతానికి, 2021కి మరింతగా పెరిగి 16.9 శాతానికి చేరింది. వాయువ్య ఆసియాలో అత్యల్పంగా 6.3 శాతం నమోదైంది. ప్రపంచ జనాభాలో సగానికి సగం ఆకలితో అలమటించేవారు ఆసియాలో ఉండగా, మూడో వంతు మంది ఆఫ్రికాలో ఉన్నారు.

వివక్షకు గురవుతున్న మహిళలు, యువత, నైపుణ్యం లేని కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు కరోనా వలన మరింత ఎక్కువగా బాధపడ్డారు. ప్రపంచబ్యాంకు అంచనాల ప్రకారం 2020లో ఆదాయాలు పోగొట్టుకున్న 20 శాతం పైతరగతుల వారు 2021లో తిరిగి సమకూర్చుకోగలిగారు. కానీ కింది 40 శాతం మంది పోగొట్టుకున్న ఆదాయాలను తిరిగి పొందలేదు. గత 20 ఏళ్లలో ఎన్నడూ లేనివిధంగా ప్రపంచంలో అసమానతలు పెరిగాయి. ఈ కాలంలో 40 శాతం ప్రభుత్వాలు సామాజిక రక్షణ చర్యలను ఒకే ఒక్కసారి చేపట్టి చేతులు దులుపుకున్నాయి. మూడు వంతుల సంక్షేమ పథకాలు మూడు నెలలు లేదా అంతకంటే తక్కువ కాలం అమలయ్యాయి.

### ఆరోగ్యకరమైన ఆహారం అవసరం

ఆకలి, ఆహార అభద్రత, పోషకాహార లోపం వంటి వాటిని అధిగమించే విధానాలు ఎంత మాత్రం అమలవడం లేదు. ప్రభుత్వాలు, సబ్సిడీ ధాన్యాలను ప్రజలకు అందుబాటులో తేగలుగుతున్నాయిగాని పళ్ళు, కూరగాయలు, వంటి పోషకాలు అందించే ఆహార పదార్థాలు అందించడం లేదు. అల్పాదాయ వర్గాలకు, వీటి ధరలు అందుబాటులో లేకపోవడం వలన వినియోగం సాధ్యపడడం లేదు. దాంతో ఆరోగ్యకరమైన ఆహారాన్ని పొందడం పెద్ద సవాలుగా ఉంది.

ప్రపంచవ్యాప్తంగా 3.1 బిలియన్ ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందుబాటులో లేదు. ఆహారం, వ్యవసాయ విధానాలకి ప్రభుత్వ మద్దతు ఏ మేరకు ఇవ్వాలో నిర్ణయిస్తున్నది మార్కెట్ ఒడిదుడుకులే గాని ప్రజలకు ఆరోగ్యవంతమైన ఆహారం అందించాలనే లక్ష్యం కాదు.

అందువలన 2030 నాటికి ఆకలిని అంతం చేయాలనే లక్ష్యాన్ని చేరుకోవడం కష్టం. సామాజిక భద్రతా వలయం ప్రపంచవ్యాప్తంగా కుంచించుకుపోయింది. 2021లో ప్రపంచవ్యాప్తంగా మరో 46 మిలియన్ల ప్రజలు ఆకలి కోరల్లో చిక్కుకున్నారు. 702-828 మిలియన్ల ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు. ఇందులో అత్యధిక భాగం ఆఫ్రికాలో ఉన్నారన్న విషయం గమనించాలి. ఆఫ్రికాలో 26 శాతం ప్రజలు ఆకలితో ఉండగా ఆసియాలో 9.1 శాతం, లాటిన్ అమెరికా, కరేబియన్ దేశాలలో 8.6 శాతం, ఓసీనియా లో 5.8 శాతం, ఉత్తర అమెరికా, యూరప్ లో 2.5 శాతం కంటే తక్కువ మంది ఆకలితో బాధపడుతున్నారు.

కోవిడ్ మహమ్మారి, పర్యావరణంలో మార్పులు దేశం లోపల, వివిధ దేశాల మధ్య అంతరాలను పెంచుతుండగా...మనం దృష్టి పెట్టాల్సిన మరో ప్రధానమైన అంశం ఆహార ధాన్యాలు. వ్యవసాయ పంటలంటే ధాన్యాలు మాత్రమే కాదని గమనించాలి. ఉక్రెయిన్ యుద్ధ ప్రభావం ధాన్యాల ఉత్పత్తిపై ఉంటుందనేది ఒక వాస్తవం. దాని ప్రభావం ఒక్క ధ్యాన్యం పైనే కాదు. ఎరువులు, విద్యుత్ శక్తి సరఫరాలపై కూడా ఉంటుంది. ఉక్రెయిన్, రష్యాలు ప్రపంచంలో అతి పెద్ద వ్యవసాయ, ధాన్యం ఉత్పత్తి, సరఫరా కేంద్రాలు.

ఎక్కువ క్యాలరీలు ఉండడం, తక్కువ ఉత్పత్తి ఖర్చు అవ్వడం వల్ల ధాన్యాల ఉత్పత్తులను ప్రోత్సహించే విధానాలు ప్రభుత్వాలు అవలంభిస్తున్నాయని వాదించవచ్చు. వీటి వినియోగం వలన పోషకాహారం అందుబాటులో లేకపోయినా, కనీసం ఆకలి తీరే అవకాశం ఉంటుంది. వరి ధాన్యం ఉత్పత్తి, అత్యధిక కర్బన వాయు కాలుష్యానికి కారణం అవుతుంది. క్యాలరీలు అధికంగా పొందగలిగినా, పోషకాలు ఎక్కువగా ఉండవు. అయినప్పటికీ ప్రపంచవ్యాప్తంగా దీనిని అధికంగా వినియోగిస్తున్నారు.

ప్రభుత్వాలు అనుసరించే ఆహార, వ్యవసాయ విధానాల ప్రభావం ఎలా వుంటుందనే అంశాన్ని ఈ నివేదిక ప్రధానంగా పరిశీలించింది. నిజానికి, ప్రభుత్వాలు మద్దతిస్తున్న ఆహార వ్యవసాయ విధానాల వలన పోషకాహార ధరలు బాగా పెరుగుతున్నాయని, పోషక విలువలు లేని అనారోగ్యకరమైన ఆహారం ప్రజలకు అందుబాటులోకి వస్తున్నదని ఆ నివేదిక అభిప్రాయపడింది. ప్రత్యామ్నాయ విధానం ఎలా ఉండాలనేది సూచించింది. ఆహార-వ్యవసాయ విధానాలు సమర్ధవంతంగా, స్థిరంగా, సమానత్వం సాధించే దిశగా ఉండాలని...వాణిజ్య ప్రయోజనాలు తీర్చే విధంగా ఉండకూడదని సూచించింది.

ప్రపంచ ప్రభుత్వాలు అనుసరించాల్సిన విధానాల రూపకల్పనలో ఎఫ్ఏఓ నివేదికకు ఎంతో ప్రాధాన్యత వుంది. భారత ప్రభుత్వం దీన్ని అర్థం చేసుకోవాలి. అలాగే, తన దగ్గరున్న గణాంకాలను ఎఫ్ఏఓ తో పంచుకోడానికి నిరాకరించడం వల్ల ఆహార భద్రతకు ఎంత నష్టం కలుగుతుందనేది కూడా ఆలోచించాలి.

# గ్యారంటీ పెన్షన్ స్కీమ్ 2.0

"కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తా"నని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఇచ్చిన వాగ్దానానికి రాష్ట్ర ప్రభుత్వం తిలోదకాలు ఇస్తున్నట్లే కనబడు తోంది. అధికారం లోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తాన్న ముఖ్యమంత్రి హామీను తెలియక చేసిన వాగ్దానంగా మంత్రులు, అధికారులు చిత్రీకరిస్తున్నారు.

"ఇప్పుడున్న సిపిఎస్ కొనసాగించడం ఉద్యోగులు సంక్షేమం దృష్ట్యా మంచిది కాదు. భవిష్యత్‌లో బ్యాంకు వడ్డీ రేట్లు మరింతగా తగ్గితే ఇప్పుడు వస్తున్న పెన్షన్ చెల్లింపు కూడా కష్టమే"నని ఒక ప్రక్క అంగీకరిస్తూనే పాత పెన్షన్ విధానం అమలు చేయలేమని చెబు తున్నారు. సిపిఎస్ బదులు జిపిఎస్ అమలు చేస్తామని ప్రతిపాదిస్తు న్నారు. దాని చుట్టూ క్రొత్త పథకాన్ని అల్లుతున్నారు.

పోరుగర్జన పేరుతో యుటియయఫ్ సాగించిన ఉద్యమం ప్రభుత్వంపై పెద్దఎత్తున ఒత్తిడి తేవడంతో సిపిఎస్ పథకం స్థానే జిపిఎస్ పథకాన్ని ప్రకటించారు. సిపిఎస్‌లో ఉద్యోగికి చివరి వేతనంలో 20.3% మాత్రమే పెన్షన్ వస్తుందని, తాము 33% పెన్షన్ ఇస్తామని పెద్ద ఎత్తున ప్రచారం చేసారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు జిపిఎస్‌ను తీవ్రంగా వ్యతిరేకించడం, సెప్టెంబర్ 1న మరోసారి పెద్దఎత్తున ఆందోళనలకు పూనుకోవడంతో తాము ప్రతిపాదించిన పథకానికి కొన్ని మెరుగులు దిద్ది 2022 సెప్టెంబర్ 7న జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సంఘాల సమావేశంలో మరోసారి చర్చకు పెట్టారు.

### గ్యారంటీ పెన్షన్ స్కీమ్ – రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన

"పెన్షన్ చెల్లింపు అనేది ఇక ప్రభుత్వాల వల్ల సాధ్యం కాదని ప్రపంచ అనుభవం చెబుతూంది. ఇటువంటి పరిస్థితుల్లో చివరి వేతనంలో 33% "పెన్షన్ గ్యారంటీ"గా చెల్లిస్తాం. గతంలో పెన్షన్ ఒకటి మాత్రమే ప్రకటించాం. ఇప్పుడు మరో 4 అంశాలు అదనంగా జోడించాం" అంటూ మంత్రుల కమిటీ గ్యారంటీ పెన్షన్ స్కీమ్ ప్రతిపాదించింది.

**ప్రభుత్వ ప్రతిపాదన :**

1. చివరి వేతనంలో 33% సర్వీస్ పెన్షన్‌గా నిర్ణయం.
2. ఫ్యామిలీ పెన్షన్‌గా సర్వీస్ పెన్షన్‌లో 60% చెల్లింపు
3. ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ వర్తింపు.
4. కనీస పెన్షన్ రూ. 10,000/-లు.
5. ఉద్యోగికి ప్రమాద భీమా చెల్లింపు :

| | |
|---|---|
| రూ. 25వేలు లోపు వేతనం గల వారికి | – రూ. 50లక్షలు |
| రూ. 25 వేలు నుండి రూ. 50వేలు లోపు | – రూ. 40లక్షలు |
| రూ. 50 వేలు నుండి రూ. 75వేలు లోపు | – రూ. 30లక్షలు |
| రూ. 75 వేలు పైబడి వేతనం గలవారికి | – రూ. 20లక్షలు |

*(చివరి నాలుగు అంశాలు క్రొత్తగా ప్రతిపాదించారు)*

**PENSION BENEFITS FOR EMPLOYEE CATEGORIES**

| Post | Last Basic Pay Drawn | CPS Monthly Pension (20% Contribution) | GPS Monthly Pension (33% of Basic Pay) | Family Pension (60% of Monthly Pension) | Accidental Insurance | Minimum Pension |
|---|---|---|---|---|---|---|
| Office Sub-ordinate | 46,164 | 9,361 | 15,234 | 9,140 | 40 Lakhs | 10,000 |
| Police Constable | 58,209 | 11,804 | 19,209 | 11,525 | 30 Lakhs | 10,000 |
| Secondary Grade Teachers | 75,406 | 15,291 | 24,884 | 14,930 | 20 Lakhs | 10,000 |
| Civil Assitant Surgeon | 1,43,006 | 29,000 | 47,192 | 28,315 | 20 Lakhs | 10,000 |

### అదనపు బెనిఫిట్స్ :

**Possible add-ons to AP GPS**

| Category | Current Benefits | Possible add-ons under | Monitory Benefits of add-ons |
|---|---|---|---|
| Health Insurance Cover | Employees Health Scheme (EHS) - for OPS Employees throught Life<br>for CPS Employees till Retirement | Employees Health Scheme (EHS) | Extending the EHS Scheme for CPS Employees post Retirement |
| Life Insurance Cover | APGLI (Group Life Insurance Scheme) and APGIS (Group Insurance Sheme) | Accidental Death and Disability Cover (pre - retirement) | Rs. 50 Lakh Cover for Monthly Basic Pay below Rs.25,000<br>Rs. 40 Lakh Cover for Rs.25,001 to Rs. 50,000<br>Rs. 30 Lakh Cover for Rs.50,001 to Rs.75,000<br>Rs. 20 Lakh Cover for above Rs.75,000 Monthly Basic Pay |
| Family Pension | Family Pension to OPS employees for life long<br>Family Pension to CPS employees Death while in service | Family Pension | Pre Retirement Death same as with OPS (50% of last basic pay)<br>Post Retirement Death spouse pension which is 60% of the guaranteed pension |
| Minimum Pension | Minimum Pension for OPS Employees<br>No Minimum Pension for CPS Employees | Minimum Pension | Minimum Pension of Rs.10,000/- (in current value) for employees with a minimum of 10 years service |

ప్రభుత్వం ప్రకటిస్తున్న "గ్యారంటీ పెన్షన్ స్కీములో ఉద్యోగులు ఇప్పుడు కడుతున్న 10% కాంట్రిబ్యూషన్‌నే చెల్లిస్తే సరిపోతుంది. అదనంగా కట్టవలసిన పనిలేదు" అయితే గ్యారంటీ పెన్షన్ స్కీమ్ నియమ నిబంధనలు ఏమిటి? ఉద్యోగి రిటైరు అయిన తర్వాత ఉద్యోగి చెల్లించిన కాంట్రిబ్యూషన్ మొత్తాన్ని ఏమి చేస్తారు? ఈ పథకానికి ఏమిటి గ్యారంటీ? అనే అంశాలు స్పష్టం చేయడం లేదు.

కేంద్ర ప్రభుత్వ సహకారం లేనిదే రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త ఆర్థిక విధానాలు అమలు చేయలేవు. ముఖ్యంగా సిపిఎస్ రద్దు చేయగలిగే అవకాశం లేదు. కొన్ని రాష్ట్రాలు పాత పెన్షన్ విధానం అమలు చేసినా 2024 ఎన్నికల తర్వాత మరల సిపిఎస్‌ను కొనసాగిస్తాయి. కాబట్టి ఏ రాష్ట్రమూ సిపిఎస్ నుండి వెనక్కు రాగలిగే అవకాశం లేదు అని రాష్ట్ర ప్రభుత్వం వాదనగా ఉంది.

**2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ :**

01.01.2004 నుండి కేంద్ర ప్రభుత్వోద్యోగులకు సిపిఎస్ అమలు చేసారు. 2003 డిసెంబరు 31లోగా రిక్రూట్‌మెంట్ ప్రక్రియ పూర్తయి 01.01.2004 తర్వాత ఉద్యోగంలో చేరిన ఉద్యోగులకు కూడా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తూ పిఎఫ్ఆర్‌డిఏ చట్టానికి సవరణ చేసారు. మన రాష్ట్రంలో సిపిఎస్ పథకాన్ని 01.09.2004 నుండి ప్రారంభించారు. డిఎస్సి 2002 ఉపాధ్యాయులకు మొదట సిపిఎస్ పథకాన్ని వర్తింపజేసినా తర్వాత కాలంలో పాత పెన్షన్ విధానం అమలు చేసారు. 2003 డిఎస్సి వారికి 01.09.2004 లోగానే నియామక ప్రక్రియ పూర్తయినా 2005 వరకు నియామకాలు జరుపలేదు. కాబట్టి వారికి పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలనే డిమాండ్ దీర్ఘకాలంగా వుంది.

రాష్ట్రంలో 2003 డిఎస్సి ఉపాధ్యాయులు సుమారు 6500 మంది ఉన్నారు. వీరేకాక పోలీసు, గ్రూప్-1 ఉన్నతాధికారులు సహా మరో 3600మంది ఉద్యోగులు కూడా ఉన్నట్లు అంచనా వీరందరికీ పాత పెన్షన్ అమలు జేసేందుకు సెప్టెంబర్ 7వ తేదీన జరిగిన సమావేశంలో మంత్రుల కమిటీ అంగీకరించింది. కనుక 2003 డిఎస్సి వారికి మరో 1,2 నెలల్లో పాత పెన్షన్ విధానం అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేస్తారు.

**మిగిలిన వారి మాటేమిటి? :**

01.09.2004కు ముందు నియామక ప్రక్రియ పూర్తయిన కొద్దిమందికి పాత పెన్షన్ విధానం అమలుచేసి మిగిలిన ఉద్యోగులందరికీ జిపిఎస్ అమలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు, అడుగులు ఉన్నాయి. ఇదే సందర్భంలో ప్రకటించిన జిపిఎస్‌కు వచ్చిన సూచనలు మేరకు ప్రభుత్వంపై ఆర్థిక భారం పడకుండా చిన్న, చిన్న రాయితీలు అదనంగా ఇస్తారు. అంటే సిపిఎస్ రద్దు కాదు. మరో రూపంలో కొనసాగుతుంది.

**ఏ పథకం లాభదాయకం?**

| విషయం | సిపిఎస్ | జిపిఎస్ | ఓపిఎస్ |
|---|---|---|---|
| సర్వీస్ పెన్షన్ | సర్వీసు ఆధారంగా చివరి వేతనంలో 20.3% | (సర్వీసు ఆధారంగా?) చివరి వేతనంలో 33% | సర్వీసు ఆధారంగా చివరి వేతనంలో 50% |
| ఫ్యామిలీ పెన్షన్ | ఉద్యోగి సర్వీసులో చనిపోతే ఫ్యామిలీ పెన్షన్ ఇస్తారు. సర్వీస్‌లో రిటైర్ అయిన వారికి ఫ్యామిలీ పెన్షన్ లేదు. | సర్వీసు పెన్షన్‌లో 60% (అంటే చివరి వేతనంలో30%) | మొదటి 7 సం॥లు ఉద్యోగి చివరి వేతనంలో 50% తర్వాత చివరి వేతనంలో 30% |
| మినిమం పెన్షన్ | లేదు | రూ.10,000 | రూ.10,000 |
| డియర్‌నెస్ రిలీఫ్ | లేదు | లేదు | చెల్లిస్తారు. |
| పే రివిజన్ | జరుగదు | జరుగదు | జరుగుతుంది. |
| గ్రాట్యుటీ | డెత్ గ్రాట్యుటీ చెల్లిస్తారు. | డెత్ గ్రాట్యుటీపై స్పష్టత లేదు | చెల్లిస్తారు. |
| కమ్యుటేషన్ | లేదు | లేదు | చెల్లిస్తారు. |
| అడిషనల్ క్యాంటమ్ పెన్షన్ | లేదు | లేదు | వయస్సు ఆధారంగా చెల్లిస్తారు. |
| హెల్త్‌కార్డులు (ఇహెచ్ఎస్) | లేదు | వర్తింప జేస్తారు | ఉంది |
| పెన్షనరీ బెనిఫిట్స్‌పై టాక్సులు | మొదటి 40%కు టాక్సు ఉండదు. మిగిలిన 20%కు టాక్సు చెల్లించాలి. | మొదటి 40%కు టాక్సు ఉండదు. మిగిలిన 20%కు టాక్సు చెల్లించాలి. | పన్ను చెల్లించనవసరం లేదు. |

**చివరిగా...**

పాత పెన్షన్ విధానంలో ఉన్న సౌకర్యాలేవీ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంలో లేవు. ఇప్పుడు ప్రభుత్వం చెబుతున్న గ్యారంటీ పెన్షన్ విధానంలో కూడా అన్ని సౌకర్యాలు లేవు. ఉన్న సిపిఎస్ విధానానికే కొత్తగా మెరుగులు దిద్దారుతప్ప ఇచ్చిన హామీని అమలు చేయడం లేదు సరికదా. ఉద్యోగ సంఘాలలో చీలిక తేవడం ద్వారా తాము అనుకున్న విధానాన్నే ముందుకు తెచ్చి అమలు చేయాలనుకుంటున్నారు. తద్వారా ఉద్యోగులకు నష్టదాయకమైన ఆర్థిక విధానాలను కొనసాగించి కార్పొరేట్లకు జాతి సంపదను ధారదత్తం చేయాలనుకుంటున్నారు. పాత పెన్షన్ విధానం తప్ప మరే విధానాన్ని యుటిఎఫ్ అంగీకరించదు. ఐక్య ఉద్యమం ద్వారా పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ జరిగేవరకు పోరాడుతుంది.

# కావాల్సింది లౌకిక, ప్రజాతంత్ర భారతం

**భారతదేశం వందవ స్వాతంత్ర్య దినోత్సవం నాటికి పేదలకు స్వంత భూమిని కలిగి ఉండే విధంగా...ఉచిత విద్య, విద్యుత్తు, తాగు నీరు... మంచి ఉద్యోగం, మంచి వేతనాలు... సరసమైన మార్కెట్లను అందుబాటులోకి తెచ్చే స్థితికి చేరుకుంటుందని ఆశిస్తున్నాను. ఏ విధమైన లింగ వివక్షను ఎదుర్కొనకుండా చదువుల్లో రాణించే పిల్లలను కలిగి ఉండే భారతదేశాన్ని కోరుకుంటున్నాను. స్త్రీ పురుషులిరువురూ పరస్పర గౌరవ భావంతో కలిసిమెలిసి ఉండే దేశాన్ని... మహిళలపై ఏ విధమైన లైంగిక దాడులు జరగనటువంటి దేశాన్ని కోరుకుంటున్నాను. ఎలాంటి మత ఘర్షణలు జరగనటువంటి భారతదేశాన్ని ఆశిస్తున్నాను.**

(వ్యాసకర్త : కేరళ పూర్వ ఆరోగ్య శాఖామంత్రి)
'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' సౌజన్యంతో
కె.కె. శైలజ



మనం డెబ్బై ఐదవ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్న ఈ తరుణంలో...భారతదేశం 1947లో ఎలా ఉన్నది? గడచిన డెబ్బై ఐదేళ్ళలో దేశంలో ఏవిధమైన మార్పులు వచ్చాయి? వందవ స్వాతంత్ర్య దినోత్సవం నాటికి ఎలా ఉండాలి? వంటి అంశాలను ఆలోచించాల్సి ఉంటుంది.

మనకు స్వాతంత్ర్యం సిద్ధించిన సమయంలో సామ్రాజ్యవాద బ్రిటన్ ... భారత దేశాన్ని పేద దేశంగా మార్చి వెళ్ళిపోయింది. దేశవ్యాప్తంగా భూస్వామ్య విధానం ఆధిపత్యంలో ఉంది. నాడు భూస్వామ్య విధానపు అత్యంత నీచమైన రూపంగా కుల వ్యవస్థ ఉంది. స్వతంత్ర భారతదేశంలో ప్రజాస్వామిక వ్యవస్థ ఉంటుందనీ, భూస్వామ్య విధానం, దానికి అనుబంధంగా ఉండే కుల వ్యవస్థ పూర్తిగా తుడిచి పెట్టుకుపోతాయని మనందరం విశ్వసించాం. మన రాజ్యాంగ నిర్మాతలు భారతదేశాన్ని ఒక శక్తివంతమైన ప్రజాస్వామ్య దేశంగా మార్చేందుకు ప్రయత్నించారు. భారతదేశం సార్వభౌమాధికార, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ఉంటుందని మన రాజ్యాంగ ప్రవేశిక తెలియచేస్తున్నది.

దేశ పౌరులందరికీ సమానమైన అవకాశాలను సమకూర్చడమే ప్రజాస్వామ్యం యొక్క ప్రధానమైన ఉద్దేశ్యం. డెబ్బై ఐదేళ్ళ స్వాతంత్ర్యం అనంతరం మానవ వనరుల అభివృద్ధిలో, పేదరిక నిర్మూలనలో, సంతోష సూచికలో దేశం చాలా వెనుకబడి ఉంది. ధనవంతులు మరింత ధనవంతులుగా మారారు. పేదలు పేదలుగానే మిగిలిపోయారు. లేదా నిష్ట దారిద్ర్యం అంచులకు నెట్టివేయబడ్డారు.

స్వాతంత్ర్యానంతరం భూస్వామ్య, కుల వ్యవస్థలను నిర్మూలించాల్సి ఉంది. నాడు భూసంస్కరణలు, వ్యవసాయిక సంబంధాలలో విప్లవం లాంటివి అవసరమైన అంశాలుగా ఉన్నాయి. కానీ అవి జరగలేదు. పారిశ్రామిక అభివృద్ధితో పాటు అభివృద్ధికి అవసరమైన ముడి పదార్థాలు లభ్యమయ్యే సారవంతమైన భూములు అనేకం మనకున్నాయి. వాటిని సేకరించవచ్చు. ప్రజల భాగస్వామ్యంతో, ప్రభుత్వ పర్యవేక్షణలో వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగాల వృద్ధి జరగలేదు.

స్త్రీల పట్ల వివక్షను ప్రదర్శిస్తూ, స్త్రీలను ద్వేషించే ధోరణులను ప్రోత్సహించే సాంప్రదాయ వైఖరులు, అమానవీయ వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాడే చట్టాలను ప్రభుత్వాలు చేయవచ్చు. తద్వారా ఉజ్వల భవితగల దేశాన్ని నిర్మించవచ్చు. మతం పేరుతో అమానవీయ ఆచార, సంప్రదాయాలు కొనసాగడానికి అనుమతించకూడదు. ఉదాహరణకు, మతం మద్దతు ఉన్నప్పటికీ అమానవీయ ఆచారం అన్న కారణంగా బ్రిటీష్ వారు సతీ సహగమనాన్ని రద్దు చేశారు. కానీ, జవహర్ లాల్ నెహ్రూ లాంటి నేతలు కలలుగన్న శాస్త్రీయ విలువలు కలిగిన దేశాభివృద్ధికి మనం దిశా నిర్దేశం చేయలేకపోయాం. ఇప్పుడు స్వయం ప్రకటిత మెజారిటీ మతం ఆజ్ఞాపిస్తే, దేశంలో మిగిలినవారు అనుసరించే పరిస్థితికి చేరుకున్నాం. భారతదేశం ప్రస్తుతం అప్రజాస్వామిక, అలౌకిక మార్గంలో నడుస్తున్నది.

ఏ ప్రజాస్వామిక దేశం కూడా విస్మరించలేని ఒక ఆదర్శం లౌకికవాదం. భారతదేశంలో ప్రధానంగా ఐదు లేదా ఆరు మతాలు, దాదాపు 6000 కులాలు, సుమారు 1600 భాషలు ఉన్నాయి. ఒకవేళ 'ఏకత్వం'తో కూడిన ఈ 'భిన్నత్వాన్ని' మనం అంగీకరించకుంటే, ఒక దేశంగా మనం వైఫల్యం చెందడం ఖాయం. నేడు దేశంలో, భిన్నత్వం అనేది కేవలం మన రాజ్యాంగంలో మాత్రమే ఉంది, ఆచరణలో లేదు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఓట్లు మరియు అధికారం కోసం కులమతాలను ఉపయోగించుకోవడం సర్వసాధారణం అయిపోయింది.

మన రాజ్యాంగంలో పేర్కొన్న భారతదేశం భిన్నమైనది. వందవ స్వాతంత్ర్య దినోత్సవ దిశగా పయనిస్తున్న ఈ తరుణంలో మన ముందున్న కఠోరమైన పరిస్థితిని ఎదుర్కోవాల్సి వుంది. అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న వారిలో ఎక్కువగా పేద ప్రజలు... ముఖ్యంగా దళిత వర్గానికి చెందిన మహిళలు ఉన్నారు. శ్రామిక శక్తిలో భారతీయ మహిళలు కేవలం 23 శాతంగా ఉన్నారు. అందులో సైతం వారు అసమాన వేతనాల వివక్షతను ఎదుర్కొంటున్నారు. మిగిలిన మహిళలంతా ఇంటి దగ్గరే ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రవేశపెట్టిన తరువాత మహిళలకు కల్పించిన 33 శాతం రిజర్వేషన్ల వల్ల వారు క్షేత్రస్థాయి రాజకీయ సంస్థల్లోకి ప్రవేశించగలిగారు. తమ సమస్యలపై గొంతెత్తి చాటేందుకవి ఉపయోగపడ్డాయి. జనాభాలో 50 శాతంగా ఉన్న మహిళలు, వారికి న్యాయబద్ధంగా రావాల్సిన ప్రాతినిధ్యం ద్వారా అధికార పదవులను చేపట్టాలి. అభివృద్ధి సూచికలలో భారతదేశం కన్నా వెనుకబడి ఉన్న దేశాల్లోని ప్రభుత్వాలు, రాజకీయ సంస్థల్లో మహిళల ప్రాతినిధ్యం మనకంటే మెరుగ్గా వుంది.

ఒక ప్రజాస్వామిక దేశానికి తప్పనిసరిగా ఉండాల్సిన లక్ష్యం సోషలిజం. ప్రతీ పౌరుడు ఎటువంటి వివక్షను ఎదుర్కొనకుండా పని చేసే వీలు కల్పించి, దేశ నిర్మాణానికి అవకాశం కల్పిస్తుంది సోషలిజం. లింగ, సామాజిక హోదాతో సంబంధం లేకుండా ప్రతీ ఒక్కరినీ సమానంగా చూసే వ్యవస్థే సోషలిస్టు వ్యవస్థ. ఈ వ్యవస్థ కోసం ప్రభుత్వం ప్రగతిశీలమైన చట్టాలను తీసుకు రావాలి. కార్యనిర్వాహక శాఖ ఈ చట్టాలను అమలు చెయ్యాలి. న్యాయ వ్యవస్థ వాటికి మద్దతుగా నిలవాలి. ఇది భారతదేశంలో వాస్తవ రూపం దాల్చాలి.

నేను వామపక్ష రాజకీయాలకు, కేరళలో అనేక పర్యాయాలు అధికారం చేపట్టిన భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్టు)కి చెందిన వ్యక్తిని. ఒక రాష్ట్రాన్ని పాలించడానికి ఎన్నుకోబడిన పార్టీ, సమాఖ్య రాజ్యాంగానికి లోబడి కొంత మేరకు మాత్రమే ప్రజలకు సేవలు అందించే అవకాశం ఉంటుంది. అయినప్పటికీ... రాష్ట్రంలో భూమి, విద్య, వైద్యానికి సంబంధించిన సంస్కరణలు చేపట్టిన కారణంగానే కేరళ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తున్నది. మానవ వనరుల అభివృద్ధి, జీవన ప్రమాణాలు (వాస్తవ ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ) అనేక ఇతర రాష్ట్రాల కంటే కేరళలో చాలా ఉన్నత స్థానంలో ఉన్నాయి. ఈ ప్రమాణాలను కొనసాగించాలంటే మొత్తం దేశమంతటా సామాజిక, ఆర్థిక అసమానతలను తగ్గించే దిశగా పని చేయాల్సి ఉంటుంది. లేకుంటే అనేక మంది ప్రజలు పేదరికంలోకి నెట్టబడతారు.

వందవ స్వాతంత్ర్య దినోత్సవం నాటికి లింగ వివక్షత లేని, కుల వ్యవస్థ అంతమైన, లౌకిక దేశంగా భారత్ ఉండాలి. అది దేశంలోని భిన్నత్వాన్ని చూసి గర్వపడే పౌరులను సృష్టించగలగాలి. ప్రజలు కులం, మతం లేదా భాష లాంటి అంశాల ఆధారంగా విభజింపబడకూడదు. సంస్కృతిని పెంపొందించడానికి భాష అత్యంత ముఖ్యమైనది. కానీ ప్రతీ భాషకు సమానమైన గౌరవం ఇవ్వాలి. ప్రజలు తమ మత విశ్వాసాలను ఆచరించవచ్చు కానీ వారు ఇతర మతాలను అగౌరవ పరచకూడదు. కాలానుగుణంగా మారేందుకు వారు సిద్ధంగా ఉండాలి.

వందవ స్వాతంత్ర్య దినోత్సవం నాటికి భావప్రకటనా స్వేచ్ఛను హరించని భారతదేశాన్ని కోరుతున్నాను. మతపరమైన తీవ్రవాదులకు ఏమాత్రం వెరవక ప్రజలు తమ భావాలను వ్యక్తీకరించడానికి అనుమతించే దేశాన్ని ఆశిస్తున్నాను.

భారతదేశం వందవ స్వాతంత్ర్య దినోత్సవం నాటికి పేదలకు స్వంత భూమిని కలిగి ఉండే విధంగా...ఉచిత విద్య, విద్యుత్తు, తాగు నీరు... మంచి ఉద్యోగం, మంచి వేతనాలు...సరసమైన మార్కెట్లను అందుబాటులోకి తెచ్చే స్థితికి చేరుకుంటుందని ఆశిస్తున్నాను. ఏ విధమైన లింగ వివక్షను ఎదుర్కొనకుండా చదువుల్లో రాణించే పిల్లలను కలిగి ఉండే భారతదేశాన్ని కోరుకుంటున్నాను. స్త్రీ, పురుషులిరువురూ పరస్పర గౌరవ భావంతో కలిసిమెలసి ఉండే దేశాన్ని... మహిళలపై ఏ విధమైన లైంగిక దాడులు జరగనటు వంటి దేశాన్ని కోరుకుంటున్నాను. ఎలాంటి మత ఘర్షణలు జరగనటువంటి భారతదేశాన్ని ఆశిస్తున్నాను. చివరగా, మన రాజ్యాంగంలో పేర్కొన్న విధంగా లౌకిక, సోషలిస్టు, ప్రజాస్వామిక భారతదేశాన్ని నేను కోరుకుంటున్నాను.

# అంగన్వాడీల విలీనం వద్దు

అంగన్వాడీ కేంద్రాల విలీనాన్ని రాష్ట్ర ప్రభుత్వం విరమించు కోవాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు డిమాండ్ చేశారు. అంగన్వాడీ కేంద్రాలను శాటిలైట్ ఫౌండేషన్ పాఠశాలలు, ఫౌండేషన్ పాఠశాలలుగా మారుస్తున్న ప్రక్రియ గురించి చెప్పాలని శాసన మండలి ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్సీలు వి బాలసుబ్రమణ్యం, కెఎస్ లక్ష్మణరావు, ఐ వెంకటేశ్వరరావు ప్రశ్నించారు.

గతంలో కూడా అంగన్వాడీల విలీనంపై ప్రయోగం చేయడం వల్ల నష్టం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానంలో భాగంగా శాటిలైట్, శాటిలైట్ ఫౌండేషన్ పాఠశాలలుగా రాష్ట్ర ప్రభుత్వం మారుస్తుందన్నారు. ఫౌండేషన్ పాఠశాలల్లో అంగన్వాడీ పిల్లలతోపాటు 1, 2 తరగతుల విద్యార్థులు కూడా ఉన్నారని చెప్పారు. 'వీటి పర్యవేక్షణ స్త్రీ, శిశు సంక్షేమశాఖ పరిధిలోకి వస్తుందా? పాఠశాల విద్యాశాఖ పరిధిలోకి వస్తుందా? ఈ రెండు శాఖలు ఈ అంశంపై ఎలా సమన్వయం చేసుకుం టాయని' ప్రశ్నించారు. వీటిల్లో ఎన్సిఇఆర్టి ప్రకారం పాఠ్య ప్రణాళికలను రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టబోతుందన్నారు. ఈ పాఠాలు బోధించాలంటే శిక్షణ పొంది అనుభవం గల ఉపాధ్యా యులు ఉండాలని చెప్పారు. ప్రస్తుతం అంగన్వాడీ కేంద్రాల్లో ఇంటర్మీడియట్ అర్హత ఉన్న టీచర్లే ఎక్కువమంది ఉన్నారని తెలిపారు. ఈ పాఠాలు బోధించేందుకు శిక్షణ ఏమైనా ఇస్తున్నారా? అని ప్రశ్నించారు.

ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో బోధిస్తే పిల్లలు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. శిశువులు, బాలింతలకు పౌష్టికాహారం అందించే కేంద్రాల్లో బోధన సాధ్యమేనా? అని ప్రశ్నించారు. టీచర్లకు శిక్షణ ఎలా ఇస్తారని, మౌలిక సదుపాయాలు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. కిలోమీటర్ దూరంలో ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో విలీనం చేస్తున్నారని తెలిపారు. చిన్నపిల్లలను అంతదూరం తీసుకెళ్లడం తల్లిదండ్రులకు ఇబ్బందిగా ఉంటుందని, దీనివల్ల నష్టం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. విలీన ప్రక్రియను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

అంగన్వాడీ టీచర్లను ప్రమోషన్ ద్వారా పాఠశాల విద్య టీచర్లుగా మారుస్తామని ప్రభుత్వం చెబుతోందని, ఇది ఎలా సాధ్యమని నిలదీశారు. నూతన విద్యా విధానంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలను విలీనం చేస్తున్నామని స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ తెలిపారు. 14,817 కేంద్రాలను శాటిలైట్ ఫౌండేషన్ పాఠశాలలుగా మారుస్తున్నామని తెలిపారు. ప్రమోషన్ల అంశంపై కసరత్తు చేస్తున్నామని చెప్పారు. పాఠశాలల పర్యవేక్షణ ఏ శాఖ పరిధిలోకి వస్తుందనే ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పకుండా దాటవేశారు.




# మున్సిపల్ టీచర్ల రాష్ట్ర సదస్సు

మున్సిపల్ విద్యారంగం అభివృద్ధి దీర్ఘకాలంగా పేరుకు పోయిన సమస్యలు చర్చించేందుకు తలపెట్టిన మున్సిపల్ టీచర్ల రాష్ట్ర సదస్సు విజయవంతమైంది. పాఠశాలల నిర్వహణ, ఉపాధ్యాయుల సర్వీస్‌లు పాఠశాల విద్యాశాఖకు బదలాయించిన నేపథ్యంలో 2022 సెప్టెంబర్ 10వ తేదీన మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం విజయవాడలో జరిగిన సదస్సు ఉపాధ్యాయుల అనుమానాలు, సందేహాలు నివృత్తి చేసేందుకు ఎంతగానో ఉపకరించింది.

**ఇదీ నేపథ్యం ....**

రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ఏకీకృతంగా లేదు. ప్రభుత్వమే నేరుగా నెలకొల్పిన పాఠశాలలు కొన్ని అయితే 73,74 రాజ్యాంగ సంస్కరణల ఆధారంగా ఆ,యా స్థానిక సంస్థలు నెలకొల్పిన పాఠశాలలు మరికొన్ని. మొత్తంగా ప్రభుత్వ, పంచాయతీరాజ్, మున్సిపల్, ట్రైబల్ వెల్ఫేర్ 4 మేనేజ్‌మెంట్లుగా రాష్ట్ర విద్యావ్యవస్థ చీలి ఉంది. ప్రభుత్వ యాజమాన్యం మినహా మిగిలిన మూడు స్థానిక సంస్థల మేనేజ్‌మెంట్లు అయినప్పటికి ఉపాధ్యాయుల సర్వీస్ కండిషన్‌ల్లో గాని, ప్రభుత్వ ఉత్తర్వుల వర్తింపు విషయంలోగాని అనేక వ్యత్యాసాలు ఉన్నాయి. ఒక మేనేజ్‌మెంట్‌కు వర్తింపజేసిన ఉత్తర్వులు మరొక మేనేజ్‌మెంట్‌కు వర్తింపజేయాలంటే సుదీర్ఘకాలం పట్టే పరిస్థితి.

ఎన్నో పోరాటాల నడుమ మున్సిపల్ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్, 010 హెడ్ ద్వారా వేతనాలు, ఏపిజిఎల్ఐ, మెడికల్ రీయింబర్స్‌మెంట్, పండిట్, పిఇటి పోస్టుల అప్‌గ్రేడేషన్, మున్సిపల్ హెడ్మాష్టర్లకు గజిటెడ్ హోదా, అర్ధజీతపు సెలవు ఎన్‌క్యాష్‌మెంట్, అప్రంటీస్ సర్వీస్‌కు నోషనల్ ఇంక్రిమెంట్లు వంటివి సాధించుకో గలిగాం. అన్ని మేనేజ్‌మెంట్లకు ఒకే పద్ధతిలో నియామక విధానాలు ఉండాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి 2000 సం౹౹ నుండి డిఎస్‌సిల ద్వారా నియామకాలు సాధించుకున్నాం.

రాష్ట్ర విభజన తర్వాత మున్సిపాలిటీల పరిపాలనా వ్యవహారాల్లో అనేక మార్పులు వచ్చాయి. ప్రభుత్వం కేటాయించే నిధులు తగ్గిపోయి స్వంత వనరులు ఏర్పాటు చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. అయితే స్వంత వనరులు లేని కారణంగా ప్రపంచబ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంకుల వంటి చోట్ల అప్పులు తెచ్చి అభివృద్ధి చేసుకోవాలని ప్రభుత్వం మార్గదర్శనం చేసింది. దీనిలో భాగంగా ప్రతీ జిల్లా కేంద్రంలో ఉన్న మున్సిపాలిటీని కార్పొరేషన్‌గా మార్పు చేసారు. అధికారులుగా ఐఏఎస్‌లను నియమించారు. క్రొత్త సిబ్బంది నియామకం చేయకుండా ఉన్న సిబ్బందికే మరిన్ని బాధ్యతలు అప్పగించారు. దీనితో ప్రాధాన్యతలు మారిపోయాయి. సమస్యలు పేరుకుపోయాయి. ఏ కొద్దిమంది అధికారులో తప్ప పాఠశాల నిర్వహణ, పర్యవేక్షణ పట్టించుకునే నాథుడు లేడు.

ప్రపంచీకరణ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతంలో రోజువారీ పనులు దొరకని ప్రజలు పట్టణాలకు వలస రావడంతో పట్టణ జనాభాతోబాటు విద్యార్థుల సంఖ్యకూడా పెరుగుతూ వచ్చింది. పెరిగిన జనాభాకు అనుగుణంగా కొత్త పాఠశాలలను స్థాపించి ఉపాధ్యాయులను నియమించవలసిన ప్రభుత్వం ఆ బాధ్యత తనది కానట్లు మిన్నకుంది.

ఉపాధ్యాయుల సమస్యలపై పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టిన ఫలితంగా కొన్ని అంశాలకు సంబంధించిన ఫైల్లు నడిపి నప్పటికీ ఆర్థికశాఖ అభ్యంతరాలతో ఒక్క సమస్యకూ పరిష్కారం కాలేదు. సమస్యలు పరిష్కరించాల్సిన యాజమాన్యం ఆ పని చేయకుండా పాఠశాలలను వదిలించుకోవాలనుకుంది. చివరకు మున్సిపల్ పాఠశాలల నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యత విద్యాశాఖకు అప్పగించారు.

జిఓ 84 ద్వారా మున్సిపల్ పాఠశాలల నిర్వహణ, పర్యవేక్షణ, ఉపాధ్యాయుల సర్వీసులు విద్యాశాఖ పరిధిలోకి వచ్చాయి. అయితే తగిన కసరత్తు చేయకుండా హడావుడిగా ఉత్తర్వులు ఇచ్చిన కారణంగా ఉన్న సమస్యలతోబాటు క్రొత్త సమస్యలు పుట్టుకొచ్చాయి. ఉపాధ్యాయుల జీతాల చెల్లింపే పెద్ద సమస్యగా మారింది. విద్యాశాఖ పరిధిలోకి వచ్చి రెండు నెలలు అయినా జీతాలు ఇంకా మున్సిపాలిటీలే చెల్లిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పాఠశాలలు, ఉపాధ్యాయుల సర్వీస్‌లు విద్యాశాఖకు బదలాయించడం సరైనదేనా? అనే సందేహాలు అందరిలో రేకెత్తాయి.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు గారు సదస్సును ప్రారంభిస్తూ పెరిగిన జనాభాకనుగుణంగా మున్సిపల్ పాఠశాలల సంఖ్య పెంచాల్సిన బాధ్యత విద్యాశాఖపై ఉందన్నారు. మున్సిపల్ పాఠశాలల్లో ఉన్న ఎస్‌జిటి తదితర ఉపాధ్యాయ పోస్టులను ఉన్న

తీకరించాలని కోరారు. అవసరం మేరకు అకడమిక్ ఇన్‌స్ట్రక్చర్లను నియమించాలని డిమాండ్ చేశారు.

సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఫ్లోర్ లీడర్ వి.బాలసుబ్రహ్మణ్యం గారు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 40% ప్రజలు పట్టణాల్లో నివసిస్తున్నారని, ఆ మేరకు పెరిగిన రాష్ట్రంలోని ఉపాధ్యాయులలో 40% ఉపాధ్యాయులు కూడా పట్టణాల్లో పనిచేయవలసి ఉండగా ఆ మేరకు పాఠశాలలు గాని, పోస్టుల సంఖ్య గాని లేవన్నారు. పట్టణాల్లో పెరుగుతున్న జనాభాలో అత్యధిక శాతం పేదలు. ఉపాధి కోసం కుటుంబాలతో సహా తరలివస్తున్నారు. వారితోబాటు వారి పిల్లలను కూడా తమవెంట పనులకు తీసుకుని వెళ్తున్నారు. అలాంటి బాలకార్మికులను నియంత్రించాలన్నా, విద్యా హక్కు చట్టం సమగ్రంగా అమలు చేయాలన్నా పట్టణాల్లో తగినన్ని పాఠశాలలు ఏర్పాటుచేసి ఉపాధ్యాయులను నియమించాలన్నారు. పట్టణాల్లో విద్యాభివృద్ధి జరిగినప్పుడే పట్టణాభివృద్ధి కూడా జరుగు తుందని, అలా కాక పట్టణాల్లో వ్యాపారం మాత్రమే అభివృద్ధి అయితే అది సమగ్ర మానవాభివృద్ధి అనిపించుకోదు అన్నారు. పట్టణాల్లో విద్యాభివృద్ధికి బడ్జెట్ విద్యాశాఖనే కేటాయించాల్సి ఉందని, బడ్జెట్ విద్యాశాఖది అయినప్పుడు పర్యవేక్షణ కూడా విద్యాశాఖదే కావాలని, జిఓ 84ను స్వాగతించినట్లు తెలిపారు.

మరో పిడిఎఫ్ ఎమ్మెల్సీ వై శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ.. మున్సిపల్ ఉపాధ్యాయులకు ప్రతిఏటా బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని కోరారు. అర్బన్ పాఠశాలల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలన్నారు.

యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ మున్సిపల్ పాఠశాలలపై నివేదికను ప్రవేశపెట్టారు. ఉన్నత పాఠశాలల హెచ్ఎంలకు డ్రాయింగ్ అధికారాలు ఇవ్వాలని, పిఎఫ్ ఖాతాలను అప్‌డేట్ చేసి, పెండింగ్ బకాయిలన్నీ చెల్లించాలని, స్పెషల్ టీచర్ల సర్వీసుకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, విద్యుత్ బిల్లులు, పాఠశాల భవనాలకు అద్దె చెల్లింపులు సమగ్ర శిక్ష అభియాన్ చెల్లించాలని, జిఓ 77ను మున్సిపల్ టీచర్లకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

మున్సిపల్ టీచర్ల సర్వీస్‌లు, సమస్యలకు సంబంధించిన వివిధ తీర్మానాలను యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు బి గోపిమూర్తి, టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు, ఎస్‌పి మనోహర్ కుమార్, ఎం హనుమంతరావు, మున్సిపల్ సబ్ కమిటీ సభ్యులు కె శ్రీనివాసరావు, ఎం అచ్చయ్య, కె తిరుపతి స్వామి, లక్ష్మినారాయణ, జెవి సుబ్బారావు తదితరులు ప్రవేశపెట్టారు.

చివరిగా రాష్ట్ర సదస్సుకు ప్రభుత్వం తరపున ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరక్టర్ మువ్వా రామలింగం మాట్లాడుతూ మున్సిపల్ టీచర్ల సర్వీస్‌లు, పాఠశాలల పర్యవేక్షణ మాత్రమే విద్యాశాఖ పరిధిలోకి వచ్చాయన్నారు. ఆస్తులు మున్సిపాలిటీల పరిధిలోనే ఉంటాయన్నారు. ఈ బదలాయింపు విలీనం కాదన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు విద్యాశాఖకు చెందుతారని, వారికి కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించడం విద్యాశాఖ బాధ్యతని పేర్కొన్నారు. ఇదే సమయంలో మున్సిపల్ పాఠశాలల సంరక్షణ, మౌలిక సౌకర్యాల కల్పన మున్సిపల్ యాజమాన్యానిదేనని స్పష్టం చేసారు.

ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు అమలు చేస్తున్న ఉత్తర్వులన్నీ త్వరలో మున్సిపల్ ఉపాధ్యాయులకు కూడా అమలు చేస్తామని తెలిపారు. జెడ్‌పి, ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు అనంతరం మున్సిపల్ టీచర్ల బదిలీలు కూడా చేపడతామని వెల్లడించారు. ప్రస్తుతం ప్రభుత్వ, పంచాయతీరాజ్, మున్సిపల్ టీచర్ల ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు చేయడం సాధ్యం కాదన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 679 ఎంఇఒ పోస్టులను త్వరలో మంజూరు చేస్తామని, ప్రతి మండలానికీ ఇద్దరు ఎంఇఒలను నియమించనున్నట్లు తెలిపారు. మున్సిపల్ టీచర్లకు కూడా ఎంఇఓ ప్రమోషన్లు ఇచ్చే అవకాశాన్ని పరిశీలిస్తామన్నారు. మున్సిపల్ ప్రధానోపాధ్యాయులకు డిడిఓ అధికారాలు ఇస్తామన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయుల జీతాలు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ద్వారా, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల జీతాలు ఎంఇఒల ద్వారా అక్టోబరు నాటికి చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

మున్సిపల్ పాఠశాలల్లో అవసరమైన ఉపాధ్యాయ సిబ్బందిని నియమిస్తామని, అవసరమైతే విద్యాశాఖలో సర్‌ప్లస్‌గా ఉన్న ఖాళీ పోస్టులతోబాటు ఉపాధ్యాయులను కూడా సర్దుబాటు చేసి విద్యా బోధనకు ఎటువంటి అంతరాయం కలుగకుండా చూస్తామని చెప్పారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మనోధైర్యం కలిగించగా, పాఠశాల విద్యాశాఖ డైరక్టర్ మువ్వ రామలింగం ఉపాధ్యాయులలో నెలకొన్న సందేహాలన్నిటిని పటాపంచలు చేయడంతో తమ సమస్యలు త్వరలో పరిష్కారమవుతాయన్న విశ్వాసం రాష్ట్ర సదస్సుకు హాజరైన ఉపాధ్యాయులకు కలిగించడంలో సదస్సు అత్యంత జయప్రదమైంది.

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతోపాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకు వస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్తరాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్యఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తి వారివీధి, గవర్నరుపేట, విజయవాడ.520002.

ఇ-మెయిల్ :**ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.

**- సంపాదకవర్గం**

# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్
Mail ID : **ikyopadhyaya1975@gmail.com**

**ప్రశ్న** : స్కూల్ అసిస్టెంట్‌లుగా వివిధ సబ్జెక్టులలో ఒకే డిఎస్‌సి లో చేరినవారి సీనియార్టీ జాబితా హెచ్ఎం పదోన్నతికి ఏ విధంగా తయారు చేస్తారు.

**- టి.ఏసుదాసు,**

**జవాబు : ముందు సబ్జెక్టువారీగా సీనియార్టీ జాబితా తయారుచేసి తదుపరి అన్ని సబ్జెక్టుకు కలిపి రెగ్యులరైజేషన్ ఆధారంగా ఇంటిగ్రేటెడ్ సీనియార్టీ జాబితా తయారు చేస్తారు.**

**ప్రశ్న** : నేను ఎస్‌జిటిగా 22 సం॥ల సర్వీస్ పూర్తి చేసినాను. నేను కుటుంబ కారణాలరీత్యా వాలంటర్ రిటైర్మెంట్ తీసుకుందామనుకుంటున్నాను. ఇంకా 18 సం॥ల సర్వీస్ మిగిలి ఉంది. నాకు పూర్తి పెన్షన్ వస్తుందా? నా భార్య కూడ ఉద్యోగి. నా అనంతరము ఆమెకు పెన్షన్ వస్తుందా?

**- ఎ.సుబ్రహ్మణ్యం, తిరుపతి**

**జవాబు : మీకు ఇంకా 18 సం॥ల సర్వీస్ ఉంది కాబట్టి పూర్తి అయిన సర్వీస్‌కి 5 సం॥ల వెయిటేజ్ కలిపి 27 సం॥ల సర్వీస్‌గా పరిగణనలోకి తీసుకుని**

$$\text{చివరి వేతనం} \times \frac{\text{అర్ధ సం॥ యూనిట్లు}}{66} \times \frac{1}{2}$$

**సూత్రం ప్రకారం పెన్షన్ లెక్కిస్తారు. మీ అనంతరం మీ భార్యకు కుటుంబ పెన్షన్ వస్తుంది.**

**ప్రశ్న** : ఏపిజిఎల్ఐ అదనపు భీమా కొరకు దరఖాస్తు చేయగా సరెండర్‌లీవు వివరాలు అడుగుతున్నారు సరియైన దేనా?

**- యస్.నరసింహారెడ్డి, ప్యాపిలి**

**జవాబు : అవసరం లేదు.**

**ప్రశ్న** : నేను 1998లో ఎస్‌జిటిగా జాయిన్ అయ్యాను. మొత్తం 150 రోజులు జీత నష్టపు సెలవు పెట్టాను. వాలంటరీ రిటైర్మెంట్ తీసుకుంటే పూర్తి పెన్షన్ వస్తుందా? జీత నష్టపు సెలవును ఏ విధంగా లెక్కిస్తారు?

**- ఎం.రామ్‌లక్ష్మి, కాకినాడ**

**జవాబు : వ్యక్తిగత కారణముల వలన పెట్టిన జీత నష్టపు సెలవు అయితే 36 నెలల వరకు, వైద్య కారణములచే పెట్టినచో మొత్తం సెలవును సర్వీస్‌కు లెక్కిస్తారు. మీకు పూర్తి పెన్షన్ అంటే ప్రస్తుతము తీసుకుంటున్న మూల వేతనంలో సగం రావాలంటే వెయిటేజీతో కలిపి 33 సం॥ల సర్వీసు పూర్తి కావాలి. ఇంకా మీకు ఎంత సర్వీసు మిగిలివుందో చెప్పలేదు కాబట్టి పెన్షన్ గురించి చెప్పలేము.**

**ప్రశ్న** : నాడు-నేడు కార్యక్రమం ఉన్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఇచ్చిన ప్రత్యేక సెలవు ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ, నాడు-నేడులో ఉన్న ప్రధానోపాధ్యాయులకు వర్తించవంటున్నారు. కేవలం యుపి, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మాత్రమే వర్తిస్తాయంటున్నారు. వాస్తవమేనా?

**- నాగేంద్ర, నంద్యాల**

**జవాబు : కాదు. పాఠశాల విద్యాశాఖ** Memo.No.ESE02/448/2021-DESIGN-CSE, Dt.13.04.2022 **నందు** Therefore all Regional Joint Directors of School Education and District Educational Officers are requested to identify the Headmasters of Primary / Upper Primary / High Schools, who rendered their services in the Nadu-Nedu (Phase-I) during the Covid-19 pandemic and issue instruction to make a separate special casual leave entry in the SRs of the individuals for 15 days అని పేర్కొనబడినది. దీని ప్రకారం ప్రాథమిక, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు కూడా వర్తిస్తుంది.

**ప్రశ్న** : ఒక మహిళా టీచర్ మెటర్నిటీ లీవ్ తీసుకున్నారు. తిరిగి జాయిన్ అయిన తరువాత ఆమెకు గల సి.యల్స్, స్పెషల్ సి.యల్స్ 15౦7౦5 మామూలుగా వాడుకోవచ్చా? లేదా దామాషా ప్రకారం వాడుకోవాలా ? తెలుపగలరు.

**- ఐ.ప్రసాదరావు, తూర్పుగోదావరి**

**జవాబు : రెగ్యులర్ టీచర్ కు దామాషా అనేది వర్తించదు. కావున మెటర్నటి లీవు వాడుకున్నా సెలవలు మామూలుగానే వాడుకోవచ్చు.**

## వాట్సాప్ ఫోటోలు పంపవద్దు

**"ఐక్యఉపాధ్యాయ"** కార్యక్రమాల ఫోటోలను వాట్సాప్‌లో పంపి స్తున్నారు. ఆ ఫోటోలు తక్కువ రిజల్యూషన్ ఉండటం వలన ప్రచురించడం ఇబ్బంది గా ఉంది. కావున కెమేరా ఫోటోలను మెయిల్ ద్వారా పంపగలరు. **- సంపాదకవర్గం**

# వివిధ సమస్యలపై ప్రాతినిధ్యాలు

**విజయనగరం**

## బిల్లులు చెల్లింపులో జాప్యంపై వినతిపత్రం



**రాజాం :** విజయనగరం జిల్లా రాజాం ఖజానా ఆఫీస్‌లో బిల్లులు జాప్యంపై సెప్టెంబర్ 2న యుటియఫ్ రాజాం డివిజన్ శాఖ ప్రాతినిధ్యం చేయడమైనది. ఖజానాధికారి సత్యనారాయణ గారితో ఫోన్‌లో మాట్లాడగ నాలుగు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పరిష్కరించని నేపథ్యంలో ఖజాన అధికారి కార్యాలయం వద్ద ప్రత్యక్ష కార్యాచరణ చేపడతామని తెలియజేయడమైనది.

ఈ కార్యక్రమంలో డివిజన్ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు బి.గౌరీ రమేష్, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రెడ్డి మోహనరావు, జిల్లా కార్యదర్శి పక్కివాసు, డివిజన్ నాయకులు పళ్ళ మురళీ, డోల కృష్ణారావు, రాజాం మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.శ్రీనివాసరావు, టి.అరుణ్‌కుమార్, డి.రామారావు, పి.సురేష్, జి.సింహాచలం, వి.ఆనంద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**పశ్చిమగోదావరి**

## సెలవులు రద్దుచేస్తూ డిఇఓ ఇచ్చిన ఉత్తర్వులు రద్దు చేయాలి



సెప్టెంబర్ 1వ తేదీన సిపిఎస్ రద్దు చేస్తూ వివిధ సంఘాలు ఇచ్చిన పోరాటాలు కారణంగా స్థానిక పోలీస్ వారి ఆదేశాలు మేరకు సెలవులను రద్దు చేస్తూ పశ్చిమగోదావరి జిల్లా విద్యాశాఖాధికారి ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకొనవలెనని డిఇఓ కార్యాలయం ఏడికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి, యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.ఎస్.విజయరామరాజు, ఏ.కె.వి.రామభద్రం, సిపిఎస్ఇఏ జిల్లా అధ్యక్షులు వి.వెంకటేశ్వరరావు, యుటియఫ్ జిల్లా కార్యదర్శులు కె.ఎస్.రామకృష్ణ ప్రసాద్, జి.రామకృష్ణంరాజు, యుటియఫ్ పాలకోడేరు ప్రధాన కార్యదర్శి కె.త్రిమూర్తులు, జి.భవాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**గుంటూరు**

## మున్సిపల్ టీచర్ల పిఎఫ్ లోన్లు తక్షణమే మంజూరు చేయాలి



4 నెలలుగా పిఎఫ్ లోన్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తక్షణమే లోన్లు మంజూరు చేయాలని యుటియఫ్ జిల్లా అధ్యక్షురాలు బి.ఆదిల, సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు కమీషనర్‌ని కోరారు. ఉపాధ్యాయులు పెళ్ళిళ్లు, పిల్లల చదువులు, వైద్య ఖర్చులు అనేక అవసరాల కోసం దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. నెలల తరబడి జాప్యం చేయడం వలన ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కమీషనర్ జోక్యం చేసుకొని ఇప్పటికైనా లోన్లు మంజూరు చేయాలని జిల్లా కమిటీ పక్షాన ప్రాతినిధ్యం చేసారు. ఈ సమావేశంలో కె.వెంకటేశ్వరరావు, ఎం.చిన్నయ్య, కె.ప్రభుజీ తదితరులు పాల్గొన్నారు.

**నంద్యాల**

## సెలవుల నవీకరణ చేయండి



**నంద్యాల :** మండల పరిధిలో కోవిడ్ సమయంలో మన బడి నాడు నేడు మొదటి దశ విధులను నిర్వర్తించిన ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను గుర్తించి వారికి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సెలవులు మంజూరు చేసి వాటిని ప్రధానోపాధ్యాయుల సర్వీస్ పుస్తకంలో ప్రత్యేక పేజీ యందు నమోదు చేయాలని ప్యాపిలి మండల విద్యాధికారి కార్యాలయంలో యుటిఎఫ్ ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి నరసింహారెడ్డి,ఆర్థిక కార్యదర్శి వెంకట మోహన్,మండల సీనియర్ నాయకులు షేక్షావలి, లక్ష్మి,చౌడమ్మ,కీర్తి చందర్,మహబూబ్ బాషా, అంబేద్కర్, హరివర ప్రసాద్,శ్రీనివాసులు, యేసు రాజు తదితరులు పాల్గొన్నారు.

# కథలోంచి భాష నేర్పడం ఎలా?

అమ్మమ్మ ఒడిలోనో తాతయ్య పక్కలోనో అతుక్కుపోయి మంత్రాలు, దయ్యాలు, భూతాలు కథల్లో వస్తుంటే బిక్కు బిక్కుమంటూ నే ఊ,ఊ అంటూ కథలు విన్నకాలంకంటె బాల్యంలో తీపిగుర్తు ఎవరికైనా ఏముంటుంది. తల్లిదండ్రులూ, టీచర్లూ బోధనలో అభ్యసన ప్రక్రియలో ఈ కథలకెంత ప్రాధాన్యత ఉందీ ఇంకా గుర్తించలేదు. మన బోధనా వైఫల్యాల్లో ఇదొకటి.

**కథలంటే పిల్లల ప్రపంచం**

పిల్లలు ఒక కథ వింటున్నారంటే దానివల్ల వాళ్ళలో మనకు తెలియకుండానే అనేక సామర్థ్యాలు ఏర్పడుతుంటాయి. ఓర్పుగా, శ్రద్ధగా వినే నైపుణ్యం వాళ్ళకి కథల వల్లే వస్తుంది. కథ ముగిసే దాకా పాత్రల చేష్టల్ని, ఘటనల్ని వాళ్ళు కెమెరాలో లాగా మనసులో బంధించి పెట్టుకొంటారు. కథకి సరికొత్త మలుపుల్ని, ముగింపుల్ని వాళ్ళు ఊహించుకొంటారు. కథలో ఒక ఆసక్తికరమైన వాళ్ళ సొంత ప్రపంచం ఉంటుంది. అందులోకి వాళ్ళు ప్రవేశిస్తారు.

చదవడం, రాయడంలోకి వెళ్ళడం ఈ 'ప్రపంచం'లోనే జరగాలి. అప్పుడే దానికి అర్థం ఉంటుంది.

పిల్లలకి తెలిసిన కథను మనం చదివి వినిపిస్తున్నప్పుడు పిల్లల అనుభూతుల్ని, చేష్టల్ని గమనించండి. ఒక వాక్యం మనం చదివాక తర్వాత ఏ వాక్యం వస్తుందో వాళ్ళు ముందుగానే ఊహిస్తారు. చెప్పేస్తారు. అంటే పిల్లలకి చదవడం నేర్పడంలో కీలకాంశం వాళ్ళకి అర్థవంతమైందిగా ఉన్నదాన్ని చదివించడంలో ఉంది. అలాగాక అక్షరాలో, పదాలో ఒంటరిగా చదివించడానికి పూనుకోవడం అర్థరహితం. మనం పిల్లలకి వీలున్నంత విషయాన్ని - వాళ్ళకి అర్థవంతమైందిగా ఉన్న దాన్ని అందించాలి. ఇలాంటి విషయాలు కథలకంటే మంచివీ, ఆసక్తికరమైనవీ, ఏవీ ఉండవు.

**కథ చదివి వినిపించడం**

పిల్లలు ఒక కథను విని, తోటి పిల్లలతో చర్చించుకొని, సొంతంగా చదివిన తర్వాత మనం ఎన్నయినా అక్కడి నుంచి మొదలు పెట్టవచ్చు.

మనం మొదట చెయ్యవల్సింది కథని చదివి వినిపించడం. ఇలా వినిపించడం పదాల్ని తప్పుల్లేకుండా గుర్తించడానికో, వాక్య విన్యాసాల్ని అర్థం చేసుకోవడానికో, కొత్త పదాల్ని నేర్పడానికో కాదు. ఇవన్నీ చాలా సంక్లిష్టమైన వ్యవహారాలు. ఒక క్రమంలో పిల్లలే వీటిని గుర్తించి పట్టుకొంటారు. మాట్లాడేటప్పుడు వాళ్ళు ఈ నియమాలన్నిటినీ అలాగే ఒక క్రమంలో గ్రహించారు. కథ వినిపించడం కథని ఆస్వాదించడానికి మాత్రమేనని మనం ముందు ఒప్పుకోవాలి.

ప్రతిదాన్నీ మనం ప్రశ్నించి ఎంత వచ్చిందో రాబట్టుకొనేందుకు ప్రయత్నించడం ద్వారా భాషను ఎప్పటికీ నేర్పలేం. వింటూ, చూస్తూ, చదువుతూ, రాస్తూ ఉండే క్రమంలో భాషా నియమాల్ని పిల్లలే సొంతంగా గ్రహిస్తారు. దీన్ని మనం మొదట అంగీకరించాలి. కథని బాగా చదివి వినిపించడండి. తర్వాత ఇతర సంగతులు వాటికంత అవే జరిగిపోతాయి.

**కథ నుంచి రాయడంలోకి...**



మరో విషయం పిల్లలు విన్న కథని తమలో తాము చిత్రిం చుకొంటారు. దాన్ని బొమ్మల రూపంలో 'రాయాలని' కోరుకొంటారు. ఈ బొమ్మలు పెద్దవాళ్ళకి అర్థం లేనివిగా అనిపించ వచ్చు. అయినా సరే మనం వాటిని ప్రోత్సహించాలి. పిల్లల మెదళ్ళలోని అర్థంగాని అనేక మిస్టరీలను ఇవి విప్పి చెబుతాయి. కొంచెం మనసు పెడితే ఈ బొమ్మలకు అర్థం మనక్కూడా తెలుస్తుంది.

పిల్లలు ఈ బొమ్మల కింద ఏదో ఒకటి రాయాలని ఉబలాట పడతారు. అవి పదాలు కావచ్చు, సవాలక్ష తప్పులతో ఉండొచ్చు. అయినా వాళ్ళకవి ప్రాధాన్యత గల 'విషయాలు', రాయడం నేర్పించడంలో ఇదొక ముఖ్యమైన మొదటి అడుగు. ఇక్కడ కీలకమైన అంశం పిల్లలు తప్పుల్లేకుండా రాయడం కాదు. అది ఒక క్రమంలో అలవడుతుంది. వాళ్ళు ఏం చేస్తున్నారు, ఏం రాస్తున్నారు అనేది కీలకమైంది.

**నటనలోకి, ఊహల్లోకి....**



కథకు 'చదివించడం', 'చిత్రించడం', 'రాయించడం' జతపరిచి నట్టే నాటకీకరణను కూడా జోడింపవచ్చు. పిల్లల్ని గ్రూపుల్లో చర్చించు కోనివ్వండి. కథను పూర్తిగానో, ఒక ఘట్టాన్నో నాటకంగా వెయ్య మనండి. పాత్రల్ని వాళ్ళే నిర్ణయించుకొంటారు. సంభాషణల్ని వాళ్ళే తయారు చేసుకొంటారు. ఎలా నటించాలో వారే నిర్ధారించు కొంటారు.

కథలోని పాత్రలు తమాషాగా ఉంటాయి. ఒక్కో పాత్రకు ఒక్కో ప్లాన్ ఉంటుంది. దాని చేష్టల్లో అది బయట పడుతుంది. పిల్లలకి ఈ పాత్రల ఆలోచనలు, చేష్టలూ అంటే మహా ఇష్టం. మరి అవే పాత్రలు సరికొత్త ఆలోచనలూ, చేష్టలూ చేసేలా పిల్లల్ని ఊహించమనండి. కథని పిల్లలకి ఇష్టమొచ్చిన మలుపు తిప్పమనండి. ఇష్టం వచ్చిన ముగింపు చెయ్యమనండి. పాత్రల్ని మంచివి, టక్కరివిగా, మొద్దువి తెలివైనవిగా పిల్లలు మార్చేస్తారు. ఇలా పిల్లలు కథల్ని 'సొంతం' చేసుకొంటారు. ఏ అంశమైనా పిల్లల సొంతమయ్యాక అందులోంచి ఎన్ని అద్భుతాలైనా జరుగుతాయి!

**వ్యాకరణంలోకి...**



వయసున్నను బట్టి, మానసిక స్థాయిని బట్టి ఇక కథ ద్వారా మనం ఎన్ని అంశాలనైనా రాబట్టవచ్చు. నామవాచకాల్ని, క్రియల్ని, విశేషణాల్ని, క్రియా విశేషణాల్ని ఆ పేరు చెప్పకుండా ఎన్నిటినైనా రాబట్టవచ్చు. వాక్యాల్ని వాటి నిర్మాణ పద్ధతుల్ని పసిగట్టేలా చెయ్య వచ్చు. ఒకే ధ్వని గల పదాల్ని క్రోడీకరింప చెయ్యవచ్చు. మనం 'వ్యాకరణం' అని దేన్ని చెబుతున్నామో దాన్నంతా ఆ పేరు చెప్పకుండా ఎంతయినా నేర్పించవచ్చు. దీనికోసం పిల్లలు కథను మళ్ళీ మళ్ళీ చదువుతారు. చదివేకొద్దీ భాషా రహస్యాలన్నీ ఒక్కొక్కటీ బట్టబయలవుతాయి. అక్షరాలతో, పదాలతో ఆటలు తయారవుతాయి. భాషా సౌందర్యం, చమత్కారం, రహస్యం ఒక్కొక్కటీ ఆవిష్కృత మవుతాయి.

**అసలు విషయం పిల్లలు సొంతం చేసుకోవడం**

పిల్లలతో కథను తిరగరాయించవచ్చు. వాళ్ళ వాక్యాలు ఎలాగైనా ఉండనీయండి. భాష నేర్పడమంటే ఇంతేనని అక్షరాలతో, పదాలతో భాష నేర్పడం ప్రారంభించే వాళ్ళు, సందర్భంలేని వాక్యాల్ని పిల్లలకి నేర్పేవాళ్ళు నమ్ముతారు. పిల్లల శక్తిపట్ల వాళ్లకి నమ్మకం తక్కువ. పెద్ద పెద్ద వాక్యాల్ని పిల్లలు పట్టుకోలేరని వాళ్ళనుకొంటారు. కఠినమైన పదాల్ని రాయలేరని వాళ్ళు అనుకొంటారు. ఇందులో ఏ మాత్రం వాస్తవం లేదు.

విషయం ఎంత విలువైనదన్నది ప్రధానం. చదవడం కానీ, రాయడం కానీ విషయాన్ని పిల్లలు ఎంత సొంతం చేసుకొన్నారనే దానిమీద, ఎంత సొంతం చేసుకొనగలిగేలాగా ఆ విషయం ఉందనే దానిమీద ఆధారపడి ఉంటాయి. విషయం సొంతమైనప్పుడు అందులోని వ్యాకరణమంతా పిల్లలకి కరతలామలకమవుతుంది. ఈ క్రమంలో పిల్లల్ని ప్రతిదాన్నీ ప్రశ్నించి ఎంత తెలుసుకొన్నారో మనం పరీక్షించనక్కరలేదు. సమాధానం ఎంత ఖచ్చితంగా చెప్పగలుగుతున్నారని కాదు మనం చూడాల్సింది. పిల్లవాడి పరిశీలన ఎంత చురుకుగా సాగుతున్నదీ మనం చూడాలి. ఈ క్రమాన్ని మనం ఒప్పుకొంటే చాలు.

అసలు మనం భాషను గురించి పట్టించుకోకూడదు. భాష నేర్చుకొంటున్నామన్న స్పృహ లేనప్పుడే భాష ఒంటబడుతుంది! భాష నేర్పడంలో మనం గుర్తించాల్సిన రహస్యాల్లోకెల్లా పరమ రహస్యమిది.

**– రమాకాంత్ అగ్నిహోత్రి**

(అనువాదం : వి.బాలసుబ్రహ్మణ్యం
చదువు మాసపత్రిక నుండి)

# ఇహెచ్‌ఎస్ కార్డుల ద్వారా వైద్యం ఏదీ ?

రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఎంప్లాయిస్ హెల్త్‌కార్డుల ద్వారా అందుతున్న వైద్యం గందరగోళంగా తయారైందని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కెఎస్ లక్ష్మణరావు, ఐ వెంకటేశ్వరరావు, వై శ్రీనివాసుల రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగులు హెల్త్‌కార్డులు తీసుకుని ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్తే ప్రభుత్వం నుంచి రూ.లక్షల్లో బిల్లులు రావాలని, ముందు మీరు డబ్బులు కడితేనే వైద్యం చేస్తామని ఒత్తిడి తీసుకొస్తున్నారని, క్యాష్‌లెస్ వైద్యం అందించడం లేదని తెలిపారు. గురువారం శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్రంలో ఇహెచ్‌ఎస్ కార్డుల ద్వారా వైద్యం సక్రమంగా అందడం లేదని, పకడ్బందీగా అమలు చేయాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు.

ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ, హెల్త్‌కార్డులకు సంబంధించి ప్రతి ఆస్పత్రికీ ప్రభుత్వం రూ.లక్షల్లో బకాయి ఉన్నందున ఉద్యోగులకు వైద్యం చేసేందుకు నిరాకరిస్తున్నారన్నారు. రిటైర్డు ఉద్యోగులకు వైద్యసేవలందడం లేదని, ప్రభుత్వం దృష్టిసారించాలన్నారు. ఎమ్మెల్సీ వై శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆస్పత్రులకు కూడా ఇహెచ్‌ఎస్, ఆరోగ్యశ్రీ బకాయిలను ప్రభుత్వం పెట్టిందని, తక్షణమే బిల్లులు చెల్లించాలన్నారు.

ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాల్లోని ఆస్పత్రులకూ బకాయిలు చెల్లించకపోవడంతో ఉద్యోగులకు వైద్య సేవలు అస్తవ్యస్తంగా తయారయ్యాయని అన్నారు.

ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజని సమాధానం చెబుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ, హెల్త్‌కార్డుల బిల్లులను ఎప్పటికప్పుడే చెల్లిస్తోందని తెలిపారు. టిడిపి హయాంలో రూ. 632 కోట్ల ఆరోగ్యశ్రీ బకాయిలను తమ ప్రభుత్వం చెల్లించిందన్నారు. వైద్య సేవలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం విలేజ్ క్లినిక్ కాన్సెప్ట్‌తో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. ఆరోగ్యశ్రీ, హెల్త్‌కార్డుల వైద్య సేవలను రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వాల కంటే మెరుగ్గా అమలు చేస్తోందని తెలిపారు.

## యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు జోజయ్యగారికి సతీవియోగం



యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కొండవీటి జోజయ్యగారి సతీమణి కొండవీటి రోజేంద్రం ఆగస్టు 29న మరణించారు. ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దటంలో ఉత్తమ ఉపాధ్యా యునిగా పేరు తెచ్చుకున్నారు. జోజయ్యగారి జీవిత భాగస్వామిగానే కాక ఆయన ఉద్యమ సహచరిణీలఃగా ఆయన వెన్నంటే ఉన్నారు. జోజయ్యగారి ఉద్యమ ప్రస్థానంలో ఆమె పాత్ర ప్రశంసనీయమైనది. ఆమె భౌతిక కాయాన్ని మెడికల్ కాలేజీకి అప్పగించడం ద్వారా మరణానంతరం సైతం ఆమె దేహం ఎంతోమంది వైద్య విద్యార్థులకు ఉపయోగకరంగానే కాక, ఎందరికో ఆదర్శవంతంగా నిలిచారు.

ఆమె మృతదేహాన్ని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు వి.బాల సుబ్రహ్మణ్యం, కె ఎస్ లక్ష్మణరావు, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు నక్క వెంకటేశ్వర్లు, కె.ఎస్.ఎస్.ప్రసాద్, యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఎం.ఏ.కె.దత్తు, డి.మస్తాన్‌రావు, విశ్వనాథం, హనుమంతరావు తదితరులు సందర్శించి నివాళి అర్పించారు.

ఆమె మృతి పట్ల యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ, పిడిఎఫ్, పలు ప్రజా సంఘాలు సంతాపం తెలియజేశారు.

# వజ్రోత్స వేళ మన దేశ విద్యారంగ పరిస్థితి



ఐ.ప్రసాద రావు
తూర్పుగోదావరి జిల్లా

ప్రపంచంలోనే అతి పెద్ద విద్యా వ్యవస్థగా మన భారత విద్యారంగం పేరుగాంచింది. ఈ 75 సంవత్సరాల ప్రయాణంలో అనేక ప్రభుత్వాలు, విద్యాభివృద్ధికి వివిధ పథకాలు, నిర్ణయాలు తీసుకుని అమలు చేసినా, నేటికీ అందరికీ విద్య అందని ద్రాక్ష వలే ఉండుట బాధాకరమైన విషయం. అదే సమయంలో నాణ్యత లేని, నైపుణ్యాలు లేని ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు పాఠశాలలు కళాశాలలు నుంచి ప్రతీ సంవత్సరం లక్షల సంఖ్యలో బయటకు వచ్చి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా, నిరుద్యోగంతో అనేక కుటుంబాలు పేదరికం అనుభవిస్తున్న తరుణంలో ప్రభుత్వ విద్యా రంగాన్ని బలోపేతం చేయాలి, బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. లైబ్రరీ, లేబరేటరీ సౌకర్యాలు ఏర్పాటు చేసి, మౌలిక సదుపాయాలు కల్పించాలి. అన్నిటికంటే ముఖ్యంగా ఉపాధ్యాయ, అధ్యాపక ఖాళీ పోస్టులు వెంటనే నింపాలి. ఇటువంటి సంస్థాగత నిర్ణయాలు తీసుకోవడం ద్వారానే భవిష్యత్తు 100 సంవత్సరాల వేడుక (శతాబ్ది ఉత్సవాలు సెంచున్నరీ సెలబ్రేషన్స్) నాటికి వంద శాతం అక్షరాస్యత సాధించ వచ్చు. ప్రపంచంలో సగౌరవంగా నిలబడ గలం. ఈ 75 సం॥ కాలంలో భారతదేశంలో విద్యారంగంలో చేసిన క్రృషిని విశ్లేషణ చేసి, భవిష్యత్తును నిర్ణయించుకొనుట సము చితంగా ఉంటుంది...











స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి అనేక పాఠశాలలు కళాశాలలు ఏర్పాటు చేసినా, గ్రాస్ ఎన్రోల్మెంట్ రేటు (జి.ఈ.ఆర్) పెరిగినా ఆశించిన స్థాయిలో ఫలితాలు లేవు. స్వాతంత్ర్యం వచ్చేనాటికి మనదేశంలో 1.4 లక్షల పాఠశాలలు మాత్రమే ఉన్నాయి. అయితే, 2020-21 నాటికి పాఠశాలల సంఖ్య 15 లక్షలకు చేరుట శుభపరిణామం. 1951 నాటికి మనదేశంలో కేవలం 28 మెడికల్ కాలేజీలు ఉండగా ప్రస్తుతం 2022 నాటికి 650 అయినాయి. స్వాతంత్ర్య సమయానికి కేవలం 4 దంత వైద్య కళాశాలలు, 33 ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్నాయి. ఇంజనీరింగ్ కళాశాలల్లో కేవలం 4500 సీట్లు మాత్రమే ఉండేవి. 1857 లో ఏర్పాటు చేసిన 3 యూనివర్సిటీలు బొంబాయి, కలకత్తా, మద్రాసులో మాత్రమే ఉండి, కేవలం లిబరల్ ఆర్ట్స్ విద్యను మాత్రమే అందించేవి. దీంతో శాస్త్ర సాంకేతిక విజ్ఞానం, వృత్తి విద్య అటకెక్కింది. అదేవిధంగా, స్వాతంత్ర్య వచ్చే సమయానికి 28 యూనివర్సిటీలు, 578 కళాశాలలు వీటిన్నింటిలో 10% శాతం మహిళా ఉపాధ్యా యునిలతో మొత్తం 24000 మంది ఉపా ధ్యాయులు పనిచేయుచూ, 1.74 లక్షల మంది విద్యార్థులు విద్య అభ్యసించేవారు. ఆరోజుల్లో 6-11 సంవత్సరాల వయస్సు గల వారిలో పాఠశాలలో చేరే వారి సంఖ్య కేవలం 43 గా ఉండేది. అనేక అసమానతలు, అంతరాలతో విద్య నడిచేది. ప్రస్తుతం 42,343 కాలేజీలు, 1043 యూనివర్సిటీలు ఉన్నాయి. యూనివర్సిటీల్లో 342.5 లక్షల మంది విద్యార్థులు వీరిలో 50.4% పురుషులు, 49.6% మహిళలు ఉన్నత విద్య అభ్యసించుట జరుగుతుంది. ప్రస్తుతం దేశంలో 23 ఐఐటీలు బహు ప్రాచుర్యం పొంది, వీటిలో 16000 మంది వివిధ కోర్సుల్లో చదువు తున్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అనేక ఏర్పాట్లు చేయుట వలన చాలా వరకూ కనీసం సెకండరీ విద్య వరకూ అందుబాటులోకి వచ్చింది. ప్రతీ జిల్లాలో సాంకేతిక, సైన్స్, పర్యావరణ విద్య అందించేం దుకు చర్యలు చేపట్టారు. ముఖ్యంగా 1948-49 మధ్య కాలంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేతృత్వంలోని కమీషన్ ఏర్పాటు చేసి, యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ (యుజిసి) ఏర్పాటు చేసి ఉన్నత విద్యకు ఊతం ఇచ్చారు. ఇదే సమయంలో మరో 2 విద్యా కమిషన్ వేసారు. యూనివర్సిటీ విద్యా కమిషన్ (యుఇసి) వేసారు. ఈ కమిటీ మంచి సూచనలు చేశారు. కోర్సులు రీ ఆర్గనైజేషన్ చేయాలని, నూతన మూల్యాంకన విధానాలు, మీడియం ఆఫ్ ఇన్స్ట్రక్షన్, మరి ముఖ్యంగా ఖాళీ ఉపాధ్యాయ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని సూచించారు. ప్లానింగ్ కమిషన్ కూడా ఏర్పాటు చేశారు. విద్యాభివృద్ధికి పలు సూచనలు చేశారు. 1950 నుంచి భారతదేశంలో ఐఐటీ లు ఏర్పాటు చేసి, సాంకేతిక విద్యకు బాటలు వేసారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యా శాఖా మంత్రిగా ఉన్న కాలంలో సిబియస్ఈ సిలబస్ ప్రవేశపెట్టారు. ఉర్దూ భాషకు, కళాశాలలు ప్రారంభం చేసారు. 1952లో సెకండరీ విద్యా కమిషన్

వేసి, సెకండరీ విద్యను, ఉపాధ్యాయ శిక్షణా విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి అని సూచించింది. 1961లో యన్.సి.ఈ.ఆర్.టి దానికి అనుగుణంగా అన్ని రాష్ట్రాల్లో యస్.సి.ఈ.ఆర్.టి వంటి విద్యా సంస్థలు ఏర్పాటు చేశారు. కొఠారి కమిషన్ మంచి సూచనలు చేశారు. దేశ జిడిపి లో కనీసం 6% నిధులు విద్య కోసం వెచ్చించాలని తెలిపారు. కామన్ స్కూల్ విధానం తీసుకుని రావాలని తెలిపారు. 7వ పంచవర్ష ప్రణాళికలో 1985-90 కాలంలో ప్రతీ జిల్లాలో సెంట్రల్ స్కూల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. 1986లో అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ నూతన విద్యా విధానం ద్వారా " ఆపరేషన్ బ్లాక్ బోర్డు ""( ఒబిబి) స్కీం ద్వారా ప్రతీ పాఠశాలలో కనీస అవసరాలు ఏర్పాటు చేయాలని, 1990 నాటికి 19 సంవత్సరాలు పూర్తి చేసుకొనేవారు కనీసం 5 సంవత్సరాల ప్రాథమిక విద్య చదవాలి అని తెలిపారు.

2000 లో సర్వశిక్షా అభియాన్ (యస్‌యస్ఏ) ద్వారా ప్రాథమిక విద్య బలోపేతానికి కృషి చేశారు. స్కూల్ బిల్డింగ్స్ నిర్మాణం చేపట్టారు. శిక్షణా తరగతులు ఇచ్చారు. ఆర్టికల్ 21 ఏ ప్రకారం, 82వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రాథమిక విద్యను ప్రాథమిక హక్కుగా మార్చారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేశారు. రకరకాల గ్రాంట్స్ ఇవ్వటం జరిగింది. విద్యా హక్కు చట్టం (ఆర్.టి.ఈ) అమలు ప్రారంభమైంది. ఇన్ని కమీషన్ ఏర్పాటు చేసి అనేక సూచనలు అమలు చేసినా నేటికీ అందరికీ విద్య అందుబాటులోకి రాలేదు. 1947లో దేశ ప్రజల అక్షరాస్యత 12% ఉండగా, 2011 నాటికి 74% ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. వీరిలో పురుషులు 82%, మహిళలు 65% అక్షరాస్యత సాధించినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ అనేక సమస్యలు విద్యారంగాన్ని వెంటాడుతున్నాయి. దీనికి ప్రధాన కారణం తగిన నిధులు మంజూరు చేయకపోవడం. విద్యా రంగంలో ప్రైవేటీకరణ కాషాయికరణకు పునాదులు వేయడమే. ప్రపంచ అక్షరాస్యతా శాతం 86.3% కంటే మనదేశంలో అక్షరాస్యత తక్కువగా ఉండుట గమనార్హం. నేటికీ మన దేశ శ్రామిక జనాభా ముఖ్యంగా 19-24 సంవత్సరాల వయస్సు గల వారిలో కేవలం 5% మంది వృత్తి విద్య అభ్యసించారు. ఇదే అమెరికా లో 52%, జర్మనీ లో 55%, దక్షిణ కొరియా లో 96% శాతం మంది వృత్తి శాస్త్ర సాంకేతిక విద్య అభ్యసించి అనేక ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొంది, ఆయా దేశాల అభివృద్ధిలో, ఉత్పత్తి, ఐ.టి రంగాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. నేటికీ మన దేశంలో చాలామందికి నాణ్యమైన నైపుణ్యాలు లేని విద్యార్థులుగా ఉండుట గమనార్హం. 2021 యునెస్కో రిపోర్ట్ ప్రకారం భారతదేశంలో 1.2 లక్షల పాఠశాలలు సింగిల్ టీచర్స్ గా నడుస్తున్నాయి అని, అనగా 11.51 లక్షల పాఠశాలల్లో 7.15% సింగిల్ టీచర్స్ స్కూల్స్ గా నడుస్తున్నాయి. దీంతో నాణ్యమైన విద్య ఎలా వస్తుంది అనేది బిలియన్ డాలర్ల ప్రశ్నగా ఈ 75 సంవత్సరాల స్వాతంత్ర్య సంబరాలు వజ్రోత్సవవేళ మనముందు కనపడుతున్నది. ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగానికి ఎక్కువ నిధులు, ప్రాధాన్యత ఇవ్వాలి.మధ్యాహ్న భోజన పథకం మరింత నాణ్యతతో ఉండాలి. 2020 నూతన విద్యా విధానాన్ని సమీక్షించాలి. ముఖ్యంగా మన ఉభయ తెలుగు రాష్ట్రాలు మాతృభాషలో బోధనకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఆంగ్ల భాష మోజును కనీసం ప్రాథమిక విద్య వరకు తగ్గించుకోవాలి. ఆంధ్రప్రదేశ్ లో అసలు ప్రపంచంలో లేని విధంగా, ప్రాథమిక విద్యను పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో లేకుండా "మెర్జింగ్" పేరుతో కూకటి వేళ్లతో పెకలిచుట జరుగుతుంది. 117 జీవో ప్రాథమిక విద్య మెడపై కత్తిలా వేలాడేసి ఉంచారు. ఇకనైనా వాస్తవ పరిస్థితిని గమనించి సరైన నిర్ణయాలతో విద్యను బలోపేతం చేయాలి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఖాళీ ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలి. ఢిల్లీ, కేరళా, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో వలే మన రాష్ట్రంలో విద్యకు ప్రాధాన్యత, పైసలు ఇవ్వాలి. ప్రపంచంలో బెస్ట్ ర్యాంకింగ్స్లో మొదటి వంద యూనివర్సిటీల్లో కనీసం పది యూనివర్సిటీలైన మనవి ఉండేటట్లు వచ్చే శతాబ్ది ఉత్సవాలు కు సిద్ధం చేయాలి. విద్యారంగాన్ని ఒక ప్రయోగశాలగా తరచూ మార్చడం అత్యంత ప్రమాదకరమైనది. అంతేకాకుండా, ఉపాధ్యాయులకు బోధనేతర పనులు, ఆన్లైన్ వర్కులు, రకరకాల యాప్ లు ద్వారా వివిధ రకాల సమాచారాన్ని అప్లోడ్ చేసే పనులు పూర్తిగా తీసేసి, కేవలం బోధనకు పరిమితం చేయడం ద్వారా నాణ్యమైన నైపుణ్యాలు విద్య అందించబడుతుంది అని ప్రభుత్వాలు ఇకనైనా గ్రహించాలి. పాఠశాలలు తెరిచే నాటికి అన్ని రకాల అచ్చు పుస్తకాలు (టెక్స్ట్ బుక్స్) విద్యార్థుల చేతిలో ఉండాలి. వేసవి సెలవుల్లో బదిలీలు, ప్రమోషన్ ప్రక్రియ ముగించాలి. మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి. గురువులను కేవలం బోధనకు పరిమితం చేయడం శ్రేయస్కరం. మంచి ఫలితాలు వస్తాయి. మేధావులు, విద్యావేత్తలు ఇచ్చే సూచనలు పరిగణనలోకి తీసుకుని మంచి నిర్ణయాలు తీసుకోవాలి. విద్య ప్రభుత్వ రంగంలో ఉండాలి. అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించుటకు విద్యా రంగమే పునాది అని గ్రహించాలి. సంపూర్ణ అక్షరాస్యత ద్వారానే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ, ప్రపంచంలో ఉన్నత స్థాయికి చేరుకుంటుంది అని పాలకులు గ్రహించాలి... ☯


## ఐక్యఉపాధ్యాయ పత్రిక చందా రేట్లు

| | | |
|---|---|---|
| విడి పత్రిక | రూ. | 15.00 |
| సంవత్సరం చందా | రూ. | 150.00 |
| 2 సం॥ల చందా | రూ. | 275.00 |
| అర్ధ దశాబ్ది చందా (5 సం॥లు) | రూ. | 650.00 |
| దశాబ్ది చందా (10 సం॥లు) | రూ. | 1250.00 |

## ఐక్యఉపాధ్యాయలో ప్రకటన రేట్లు

| | | |
|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | రూ. | 30,000.00 |
| 2,3 కవర్ పేజీ (కలర్) | రూ. | 20,000.00 |
| లోపలి పేజీ (బ్లాక్ & వైట్) | రూ. | 10,000.00 |
| ॥ ఆప్షనల్ | రూ | 11,000.00 |

# సదస్సులు - సమావేశాలు

## ఏలూరు

### అరెస్టులు, నిర్బంధాలతో ఉద్యమాలను అణచలేరు

ప్రజాస్వామ్య వ్యవస్థలో తాము అధికారంలోకి రావడానికి ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలలో ఒకటైన సిపియస్ రద్దు కోసం ఉద్యమిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులను ముందస్తు నోటీసులు, గృహ నిర్బంధాలతో భయాందోళనలకు గురిచేయడం అప్రజాస్వామికమని యం.యల్.సి. షేక్ సాబ్జీ అన్నారు.

ఏలూరులో యుటియఫ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఆర్.రవికుమార్ అధ్యక్షతన జరిగిన యుటియఫ్ జిల్లా కార్యవర్గ సమావేశంలో సాబ్జీగారు మాట్లాడుతూ అరెస్ట్ లు , నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని ఆయన అన్నారు.

దేశంలో ఏరాష్ట్రంలోనూ లేనివిధంగా ప్రభుత్వ విద్యా రంగాన్ని నాశనం చేసే చర్యలు మానుకోవాలని, ప్రజల కోరిక మేరకు పాఠశాలల విలీనం ఆపాలని, బోధనకు ఇబ్బందిగా ఉన్న యాప్ల భారాన్ని తొలగించాలని, గత ప్రభుత్వం మాదిరిగా యాప్ల అమలుకు ప్రభుత్వమే డివైస్ లు ఇవ్వాలని, వెంటనే రేషనలైజేషన్, బదిలీలు , ప్రమోషన్స్ జరపాలని డిమాండ్ చేసారు.

జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.వి. శ్యాంబాబు, సహాధ్యక్షులు జి.వెంకటేశ్వరరావు, బి.సుభాషిణి, కోశాధికారి ఎస్.కె. ముస్తఫా అలీ, జిల్లా కార్యదర్శులు ఎం.వి.అప్పారావు, పి.సాగర్ బాబు, యస్.సుధారాణి, బి.వి.రవీంద్ర, ఎ.రాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి.బి.ఎస్. సుబ్రహ్మణ్యం, వి.కనకదుర్గ, ఎ.విక్టర్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.వి. బేతాళరావు, సభ్యులు టి.ప్రసాద్, ఎం.ఏ. నబీ, ఏలూరు జిల్లా కార్యవర్గ సభ్యులు, శాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## విజయవాడ

### కామన్ స్కూల్ విధానం రావాలి

**విస్సన్నపేట :** విద్యారంగంలో అసమానతలు తొలగాలంటే కామన్ స్కూల్ విధానం ఒక్కటే పరిష్కారమార్గమని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు విస్సన్నపేట హైస్కూలునందు యుటియఫ్ ఎన్టిఆర్ జిల్లా కార్యదర్శి బి.సిహెచ్.వి.సూర్య నారాయణ అధ్యక్షతన 75 సం॥ల భారత దేశం లౌకిక విద్య సవాళ్ళు అనే అంశంపై స్టడీ సర్కిల్ జరిగింది.

ఈ సమావేశంలో ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వాతంత్ర్య అనంతరం భారత దేశంలో విద్యా అభివృద్ధికి అనేక కమిటీలు ఏర్పాటు చేసారని ఆ కమిటీల సిఫారస్సులో పాలకపక్షాలు తమకు సానుకూలంగా ఉన్న వాటినే అమలు చేసారన్నారు. తారతమ్యత లేని విద్య అన్ని వర్గాల వారికి అందాలంటే 1964లో కొఠారి కమీషన్ సిఫారసు చేసిన కామన్ స్కూల్ విధానం తేవాల్సిన అవసరం ఉందన్నారు.

కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీలో పాఠశాలల విలీనం అనే అంశమే లేదన్నారు. ప్రస్తుతం విద్యారంగంలో తెస్తున్న మార్పులు పాఠశాలలను బలోపేతం చేయాల్సింది పోయి మూతపడే ప్రమాదంలోకి నెట్టివేస్తున్నాయన్నారు. మేధావులు, ఉపాధ్యాయులు ప్రజల్లో చైతన్యం కల్గించి ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

ఎన్టిఆర్ జిల్లా యుటియఫ్ ప్రధానకార్యదర్శి ఎ.సుందరయ్య, జిల్లా కార్యదర్శి పి.భవాని, ఏలూరు జిల్లా కార్యదర్శి పి.వీరకోటి, విస్సన్నపేట యుటియఫ్ శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బి. రాజేంద్రప్రసాద్, ఇ.నాగేశ్వరరావు, చాట్రాయి మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు జె.చంటి, పి.రత్తయ్య, రెడ్డిగూడెం శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.బాలకోటేశ్వరరావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గుంటూరు

### సిపిఎస్ రద్దు కోరుతూ సంతకాల సేకరణ

ఉద్యోగుల భవిష్యత్తును బలిచేస్తున్న సిపిఎస్ రద్దు చేయాలని, విద్యారంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టే ఎన్ఇపి–2020 రద్దు చేయాలని స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్టిఎఫ్ఐ) దేశవ్యాపిత సంతకాల సేకరణలో భాగంగా యుటియఫ్ రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు యుటియఫ్ గుంటూరు జిల్లా కమిటీ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని జిల్లా కార్యాలయంలో ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు పాల్గొని ప్రారంభించారు. సంతకాల సేకరణ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్ మరియు రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంత రావు, రాష్ట్ర కార్యదర్శులు కెఎస్వి దుర్గారావు, జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శులు ఎం.డి.షకీలాబేగం, సిహెచ్.ఆదినరాయణ, ఎం. ధనరాజ్ రావు, రవి, ప్రభుజీ, తన్వీర్ తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

మున్సిపల్ టీచర్ల పాలన పర్యవేక్షణ బాధ్యత విద్యాశాఖకు అప్పగిస్తున్న నేపథ్యంలో ఉన్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించి సర్వీస్‌ను అప్ టు డేట్ చేయాలని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి

కె.ఎస్.ఎస్.ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. జిల్లా అధ్యక్షురాలు బి.ఆదిలక్ష్మి అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మున్సిపల్ ఉపాధ్యాయులు సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తక్షణమే అన్ని మున్సిపల్ కార్యాలయాలు ఉపాధ్యాయుల సర్వీస్ రిజిష్టర్లను అప్ టు డేట్ చేయాలని, జీతలు, అరియర్స్ జాప్యం లేకుండా చెల్లించాలని కోరారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులకు డ్రాయింగ్ పవర్స్ ఇవ్వాలని డిమాండ్ చేసారు.

ఈ సమావేశంలో రాష్ట్ర సహాధ్యక్షురాలు ఎ.ఎన్.కుసుమకుమారి మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలలో ఖాళీలను నింపాలని, విద్యార్థుల సంఖ్యనుబట్టి పోస్టులు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారం చేయని పక్షంలో పోరాట కార్యక్రమం ఇవ్వటం జరుగుతుందని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.కళాధర్, కోశాధికారి ఎం.డి.గయాసుద్దౌలా, మున్సిపల్ కమిటీ కన్వీనర్ కె. సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎం.ఇ.షకీలా బేగం, ఆడిట్ కమిటీ సభ్యులు గురు బ్రహ్మం, పట్టణ శాఖల బాధ్యులు రెహ్మాన్, మౌలాలి, రాము, ప్రేమ్ కుమార్, ఏడుకొండలు, రాజశేఖర్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కడప

### సిపిఎస్ రద్దుపై ముఖ్యమంత్రి హామీ అమలు చేయాలి

కాంట్రిబ్యూటరీ పెన్షన్(సిపిఎస్) విధానాన్ని రద్దుచేసి ఉద్యోగ, ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్) ఐక్య ఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు పి.బాబు రెడ్డి డిమాండ్ చేశారు.

కడపలోని యుటిఎఫ్ భవన్‌లో జరిగిన యుటిఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఉద్యమిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం సిపిఎస్ స్థానంలో గ్యారెంటీ పెన్షన్ స్కీం (జిపిఎస్) విధానాన్ని అమలు చేస్తామని పేర్కొనడం ఉద్యోగులను మభ్య పెట్టడమేనని ఆరోపించారు. ఎన్నికల మేనిఫెస్టోతో పాటు పాదయాత్రలో కూడా సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని మరిచారా ఆయన ప్రశ్నించారు. మున్సిపల్ పాఠశాలల నిర్వహణ పాఠశాల విద్యకు బదలాయింపు చేశారు కాబట్టి పాఠశాల విద్యాశాఖలో ఉన్న అన్ని సౌకర్యాలు మున్సిపల్ టీచర్లకు వర్తింపజేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల విలీనం పేరుతో ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతున్నదని ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ కడప జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు, అన్నమయ్య జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బి.హరి ప్రసాద్, ఎస్.జాబీర్, కడప జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, డి.రూతు ఆరోగ్య మేరి, ట్రెజరర్ నరసింహారావు, జిల్లా కార్యదర్శులు చంద్రశేఖర్,ఎస్.దావుద్దీన్, రవీంద్రుడు, నాగేశ్వరావు, సుబ్బరాజు యాదవ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుజాత రాణి, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

కడపలోని యూటీఎఫ్ భవన్లో మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలల పర్యవేక్షణ, పరిపాలన విద్యాశాఖ పరిధిలోకి రావడం వల్ల వివక్షత లేకుండా ప్రభుత్వ, పంచాయతీరాజ్ ఉపాధ్యాయుల సర్వీస్ల మాదిరి మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీస్లు కూడా పరిగణించబడతాయని యుటియఫ్ భావిస్తున్నదన్నారు. అందుకే మున్సిపల్ టీచర్ల సర్వీస్ ను పాఠశాల విద్యాశాఖకు బదలాయించడాన్ని ఆహ్వానించిందన్నారు. దీంతో పాటు సమస్యల పరిష్కారానికి సదస్సులు నిర్వహించడంతోపాటు, పోరాట కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయుల జీతాలు మంజూరు విషయంలో ఉన్న సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు

యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబులు మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయులకు ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ల సమస్యను పరిష్కరించాలని, పండిట్, పిఇటి పోస్టుల అప్ డేషన్, హెడ్మాష్టర్లు లేని పాఠశాలలకు పోస్టు కేటాయింపు, సమగ్ర శిక్ష నుండి గ్రాంట్లు, అర్బన్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ల నియామకం,హెడ్మాష్టర్లకు డిడిఓ అధికారాలు, ఉపాధ్యాయులు లేనిచోట అకడమిక్ ఇన్స్ట్రక్టర్ల కొనసాగింపు, మున్సిపల్ ఉపాధ్యాయుల బదిలీలు, సర్వీస్ రూల్స్, 398 టీచర్ల నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు లాంటి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షురాలు రూతు ఆరోగ్య మేరీ, ట్రెజరర్ నరసింహారావు, జిల్లా కార్యదర్శి దావుద్దీన్, నగర కార్యదర్శి కరీముల్లా సునీల్ తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలల విలీనాన్ని ఆపాలి

పాఠశాలల విలీనం పేరుతో ప్రాథమిక పాఠశాలలను కనుమరుగు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ దుందుడుకు విధానాన్ని వెనక్కి తీసుకోవాలని ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు పి.బాబురెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చింతకొమ్మదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 117 ద్వారా ప్రాథమిక పాఠశాలలను సమీపంలోని ఉన్నత పాఠశాలలో విలీనం చేస్తూ ప్రాథమిక విద్యను పేద బడుగు బలహీన వర్గాలకు దూరం చేస్తున్నారని వెంటనే ప్రభుత్వం ఈ జీవోను వెనక్కి తీసుకుని ప్రాథమిక పాఠశాలలో యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఒక చింతకొమ్మదిన్నె ప్రాథమిక పాఠశాల యందు 146 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో నేడు 20 మంది విద్యార్థులు మాత్రమే మిగిలిపోతున్నారు మిగిలిన విద్యార్థులు ఎక్కువ భాగం ప్రైవేట్ బాట పట్టడం జరిగింది ఇలా పాఠశాలలను నిలువునా చీల్చి వేయడం వల్ల ప్రభుత్వ విద్యను పేదలకు దూరము చేయడమేనని ఆయన తెలిపారు.

కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా కడప జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాదన విజయ్ కుమార్ పాలెం మహేష్ బాబు అన్నమయ్య జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హరిప్రసాద్ జాబీర్ కడప జిల్లా సహాధ్యక్షులు రవికుమార్ జిల్లా కార్యదర్శి దావుద్దీన్ మండల ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి ఉపాధ్యాయులు శ్రీధర్ మూర్తి కేదార్నాథ్ శైలజ శోభారాణి శ్రీలక్ష్మి రెడ్డి రాణి రుద్ర మూర్తి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### ఎన్ఇపి-సిపిఎస్ రద్దుకై సంతకాల సేకరణ

ఆగష్టు 25 నుండి సెప్టెంబర్ ఐదు వరకు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానాన్ని మరియు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా పిలుపునిచ్చారు. యుటియఫ్ మరియు ఎస్.టి.ఎఫ్.ఐ పిలుపులో యుటిఎఫ్ భవన్ నందు సిపిఎస్ రద్దు మరియు ఎన్ఈపి ఉపసంహరణకై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని కార్యదర్శి లక్ష్మి రాజా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరనారాయణ సిద్దయ్య దేవదాసు జావేదు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల

### ప్రభుత్వం నిరంకుశ విధానాలను విడనాడాలి

**ప్యాపిలి :** సి.పి.ఎస్. రద్దు కోసం సెప్టెంబర్ 1 వ తేదీన ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు పోరాటాలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎటువంటి పోరాటాలలో పాల్గొనకూడదని నోటీసులు జారీ చేయడం ప్రభుత్వ నిరంకుశ విధానాలకు అద్దం పడుతోందని యుటిఎఫ్ జిల్లా కోశాధికారి నరసింహారెడ్డి దుయ్యబట్టారు. స్థానిక యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో మండల శాఖ సహాధ్యక్షులు వాసవి అధ్యక్షతన నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సి పి యస్ రద్దు కోసం ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు నిర్వహించే పోరాటంలో ఉద్యోగులు ఎవరూ పాల్గొనకూడదని ప్రభుత్వ కార్యాలయాల వద్దకు మరియు పాఠశాలల వద్దకు వచ్చి మరీ పోలీసులు నోటీసులు జారీ చేయడం ప్రభుత్వ దమననీతికి దర్పణం పడుతోందని విమర్శించారు

ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు అబ్దుల్ లతీఫ్, చంద్ర మోహన్, రమేష్ నాయుడు, బొజ్జన్న, శాంతి కుమార్, లక్ష్మి దేవి, ఇక్బాల్ బాషా తదితరులు పాల్గొన్నారు.

### విద్యారంగంలో ఎన్నో సవాళ్లు

**ప్యాపిలి :** స్వాతంత్ర్యం అనంతరం విద్యా రంగంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నామని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీమతి శాంతి ప్రియ అన్నారు. మండలంలోని స్థానిక కార్యాలయంలో యుటిఎఫ్ ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో మండల శాఖ అధ్యక్షులు సర్వజ్ఞ మూర్తి అధ్యక్షతన 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశం – లౌకిక విద్య సవాళ్లు అనే అంశంపై స్టడీ సర్కిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి శాంతి ప్రియ హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో విద్యా రంగంలో పెను మార్పులు చోటు చేసుకున్నాయని తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం ఏర్పాటు చేయబడిన రాధాకృష్ణ కమిషన్, లక్ష్మణ స్వామి మొదలియార్ కమిషన్, కొఠారి కమిషన్, జాతీయ విద్యావిధానం 1986, నూతన విద్యావిధానం 2020 ఈ విధంగా ఎన్నో కమీషన్లు తమ ప్రతిపాదనలను ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. కానీ 1968 లో వచ్చిన కొఠారి కమిషన్ మాత్రమే కామన్ స్కూల్ విధానం ఉండాలని అదే విధంగా అందరికీ సమాన విద్య ఉండాలని ప్రతిపాదించిందని పేర్కొన్నారు. కానీ ఆనాడు ఉన్న పాలకులు ఈనాడు ఉన్న పాలకులు ఆ ప్రతిపాదనలు పట్టించుకోలేదని విమర్శించారు. యుటిఎఫ్ జిల్లా కోశాధికారి నరసింహారెడ్డి మాట్లాడుతూ 35 సంవత్సరాలుగా అమలులో ఉన్న జాతీయ విద్యావిధానం రద్దు చేసి కొత్త విద్యావిధానం తీసుకొని రావాలని అనుకున్న కేంద్ర ప్రభుత్వం కనీసం ఉపాధ్యాయులతో కానీ, విద్యా రంగ శ్రేయోభిలాషులతో కానీ, మేధావులతో కానీ కనీసం చర్చించకుండా 2020 జాతీయ విద్యావిధానం ముసాయిదా విడుదల చేసిందని విమర్శించారు.

కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్లు రఘు నాయక్, అంజనప్ప, భాస్కర్ రెడ్డి, హుసేన్ బాషా, వెంకట మోహన్, భోగేశ్వరమ్మ, స్వాతి, ప్రభావతి, రమేష్ నాయుడు పాల్గొన్నారు.

# నిరసన కార్యక్రమాలు

## శ్రీకాకుళం

### సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

రాజాం మండల కేంద్రంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఆర్.మోహనరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు, మండల శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.శ్రీనివాసరావు, టి.అరుణ్ కుమార్, ఎం.కృష్ణమూర్తి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బి.రామి నాయుడు, జి.రమేష్, ఇ.వెంట్రావు, బి.నాగేశ్వరరావు, ఆర్.దాలినాయుడు, ఎం. శ్రీరాములు, పర్సు నాయుడు, జి.శివలక్ష్మి, వి.ఉషారాణి, బి. సింహాచలం, కె.తిరుపతిరావు, వి.వెంకటరమణ, పి.బలరామ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు

### సిపిఎస్ రద్దు చేయాలి ఉద్యమాలపై నిర్బంధం ఆపాలి

ప్రభుత్వం సిపియస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉపాధ్యాయుల పై మోపిన కేసులను బేషరతుగా ఉపసంహరింప చేసుకోవాలని రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఏలూరు యుటిఎఫ్ కార్యాలయం నుండి ఏలూరు తహసిల్దార్ కార్యాలయం వరకు జరిగిన నిరసన ప్రదర్శనలో ఏలూరు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ రవి కుమార్ పి.వి.నరసింహారావు, జిల్లా సహాధ్యక్షులు బి.సుభాషిని, జిల్లా కోశాధికారి షేక్ ముస్తాఫా అలీ, జిల్లా కార్యదర్శులు ఎస్ సుధారాణి, ఎన్. రాంబాబు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి.కనకదుర్గ, ఎల్. కనకదుర్గ, కె వి అప్పారావు, వి.బి.ఎస్. సుబ్రహ్మణ్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.వి. రంగ మోహన్, జిల్లా మున్సిపల్ కోఆర్డినేటర్ ఈడే శివ శంకర్, ఏలూరు నగర నాయకులు జక్రియా, రాజారావు, పెదపాడు మండల నాయకులు రవికుమార్, దెందులూరు నాయకులు జయకుమార్ పాల్గొన్నారు. ప్రదర్శన అనంతరం విజ్ఞాపన పత్రాన్ని తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అధికారికి అందించడం జరిగింది.

## కృష్ణా జిల్లా

### ఉపాధ్యాయులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సిపియస్‌ను రద్దుచేసి, ఎన్నికల హామీలను అమలు చేయాలనీ, ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఉద్యమాలపై ప్రభుత్వ నిర్బంధ విధానాలను వ్యతిరేకిస్తూ, ఉపాధ్యాయులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలనీ కోరుతూ యు.టి.ఎఫ్. కృష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో మచిలీపట్నం రెవెన్యూ అధికారి కార్యాలయం ఎదుట సాయంత్రం నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి జె. లెనిన్ బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయులు శాంతియుతంగా చేస్తున్న ఉద్యమాలపై ప్రభుత్వ నిర్బంధ విధానాలను తీవ్రంగా ఖండించారు. ఉపాధ్యాయులకు వారి ఇళ్లకు, పాఠశాలలకు వెళ్లి నోటీసులు ఇవ్వడం, అక్రమ కేసులను బనాయించి అరెస్టులు చేయడం అమానుషమనీ, ఉపాధ్యాయులను, కుటుంబ సభ్యులను భయ భ్రాంతులకు గురిచేయడం, ఉద్యమాలను బలవంతంగా అణచివేయడం సక్రమం కాదనీ, రాష్ట్ర నాయకులతో చర్చించి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షురాలు జె. ఝాన్సీ గారు, జిల్లా కార్యదర్శులు జె. ప్రసాదరావు, టి. గంగరాజు, మచిలీపట్నం నగర మరియు మండల శాఖల ప్రధాన కార్యదర్శులు సిహెచ్. రాజా శ్రీధర్, ఆర్. వేంకటేశ్వర రావు, నగర శాఖ గౌరవాధ్యక్షులు టి.వి. రఘుకాంత్ గారు మరియు కార్యకర్తలు, ఉపాధ్యాయులు 40 మందికి పైగా హాజరైనారు. అనంతరం మండల రెవెన్యూ అధికారి డి. సునీల్ బాబు గారికి మెమొరాండం సమర్పించడమైనది.

## గుంటూరు

### ఎంఆర్ఓ కార్యాలయం వద్ద నిరసన

**చేబ్రోలు :** సిపిఎస్ రద్దు చేయాలని కోరుతూ, ఉపాధ్యాయులపై నిర్బంధాలను–అక్రమ అరెస్టులను, కేసులను నిరసిస్తూ చేబ్రోలు ఎంఆర్ఓ కార్యాలయం వద్ద యుటియఫ్ చేబ్రోలు మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వరరావు, మండల కమిటీ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులపై వై.రమేష్‌బాబు, డి.నాగేశ్వర రావు, గౌరవాధ్యక్షులు ఐ.శ్రీనివాస్‌రెడ్డి, మహిళా నాయకులు అన్నపూర్ణ, రమాదేవి, సునీత, కార్యదర్శులు అంకమ్మరావు, విజయరాజు, కె.శ్రీనివాసరావు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నిరసన అనంతరం స్థానిక ఎంఆర్ఓకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

### ప్రభుత్వ హామీని నిలబెట్టుకోవాలి

సిపిఎస్ విధానం రద్దు చేయాలని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని అమలు చేయాలని యుటియఫ్ పక్షాన స్థానిక తాలూకా కేంద్రం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు, జిల్లా అధ్యక్షులు బి.ఆదిలక్ష్మి మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం హామీని నిలబెట్టుకోవాలని కోరితే ఉపాధ్యాయుల్ని పాఠశాలల్లో అరెస్టు చేయడం తహసీల్దార్ ముందు హాజరు పర్చటం గృహ నిర్బంధాలు చేయటం తీవ్రమైన చర్యగా తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, ఆడిట్ సభ్యులు బి.ప్రసాద్, మండల బాధ్యులు రమేష్, ఆదమ్ సాహెబ్,

ఎం.చిన్నయ్య, కె.వెంకటేశ్వరరావు, రాజశేఖరరెడ్డి, నిర్మల, పి.హను మంతరావు, ప్రభుజీ, చంద్రశేఖర్, అనిల్ కుమార్, సురేంద్ర, మధు, లక్ష్మి, తిరుపతమ్మ, బీమా, ఏసోబు పాల్గొన్నారు. అనంతరం స్థానిక తహసీల్దార్ గారికి వినతి పత్రం అందించటం జరిగింది.

## నెల్లూరు

### ఉద్యమాలపై నిర్బంధించడం కేసులు పెట్టడం దారుణం

తహసిల్దార్ కార్యాలయం వద్ద బుచ్చి సంగం దగదర్తి మండలాల యుటియఫ్ నాయకులు నిరసన చేపట్టి ఇంఛార్జి ఎంఆర్ఓ రమాదేవికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి వి.వి.శేషులు, జిల్లా కార్యదర్శి నాగిరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్లు వి.రమాదేవి, కె.వి.శ్రావణ్ కుమార్, సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున, జిల్లా కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్ టి.గోపాలకృష్ణమూర్తి, బుచ్చి, సంగం, దగదర్తి మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు షేక్ అహ్మద్ బాషా, ఎస్.హజరత్ బాబు, షేక్ నయీమ్, గంగాధర్, ఎం.రసూల్, మహిళా ఉపాధ్యా యులు జానకి, శ్రావణి, రమణి, విజయలతోబాటు మూడు మండలాల యుటియఫ్ సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్నూలు

### ఉపాధ్యాయులపై కేసులు ఎత్తివేయాలి

**ఎమ్మిగనూరు :** ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలని ఆందోళనలు చేస్తున్న ఉపాధ్యాయులపై పెట్టిన బైండోవర్ కేసులు ఉపసంహరించుకోవాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్. నాగమణి, జిల్లా కార్యదర్శి ఎస్.దావీదు డిమాండ్ చేసారు. సెప్టెంబర్ 1న స్థానిక తహశీల్దార్ కార్యాలయం దగ్గర యుటియఫ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం తహశీల్దార్ జయన్నకు వినతి పత్రం అందజేసారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్ష, ప్రధానకార్య దర్శులు ఎస్.చిన్న యల్లప్ప, వై.రామాంజనేయులు, గ్రామీణ ప్రధాన కార్యదర్శి ఎం.రాజు, సీనియర్ నాయకులు బి.జి.మాదన్న, పి.శాంతి రాజు, జి.నారాయణ, సి.పెద్దారెడ్డి, బి.జ్ఞానప్రకాష్, జి.మాదన్న, పి.ప్రకాష్, ద్రాక్షమ్మ, సోన, నాగ సరస్వతి, అనురాధ, ఆరవిందమ్మ, గీతారాణి, లీలావతి, జయమ్మ, యం.వి.రకుమార్, బి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**కోసిగి రూరల్ :** సిపిఎస్‌ను రద్దు చేయాలని స్థానిక కార్యాల యంలో తహశీల్దార్ రుద్ర గౌడ్‌కు యుటియఫ్ నాయకులు మాలరి నాగరాజు, యస్.విజయకుమార్, కిరణ్, లక్ష్మీకాంత్ రెడ్డి, చిన్న వీరన్న, మల్లీశ్వరి వినతి పత్రం అందజేసారు.

**ఆదోని :** ఉపాధ్యాయులపై పెట్టిన బైండోవర్ కేసులను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని యుటియఫ్ జిల్లా కార్యదర్శి టి.గాది లింగప్ప, యుటియఫ్ సీనియర్ నాయకులు నర్సయ్యగౌడ్‌లు తహశీల్దార్‌కి వినతిపత్రం అందజేసారు. మండలశాఖ అధ్యక్షుడు సుధాకర్, రంగన్న, శ్రీనివాసులు, మల్లికార్జున, నారాయణ, శేకన్న, రుద్రముని, పెద్దయ్య, శ్రీకాంత్, తేజ, గిరిబాబు, ఋషికేస్, బసప్ప, భోజరాజు, శివకుమార్ గౌడ్, మల్లయ్య తదితరులు ఉన్నారు.

**ఆస్పరి :** యుటియఫ్ జిల్లా కార్యదర్శి దేవపాల్ తహశీల్దార్ కుమారస్వామికి వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బాబు, గోపి, మండల నాయకులు రాముడు, అదెప్ప, కృష్ణుడు, రాజు, మోదిన్, బాష, బసవరాజు, హోసన్, రామాంజినేయులు, సుంకన్న, వెంకట రాముడు, అల్లెన్న శివ, రాజు, దర్శన్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

**నందవరం :** ఉపాధ్యాయులపై పెట్టిన బైండోవర్ కేసులను ఉపసంహరించుకోవాలని యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు జె.ఎల్లప్ప డిమాండ్ చేసారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం దగ్గర యుటియఫ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం తహశీల్దార్‌కి వినతిపత్రం అందజేసారు. మండల శాఖ అధ్యక్షుడు ఎస్.సుధాకర్, గౌరవాధ్యక్షు డు ఆంజనేయులు, సహాధ్యక్షుడు నీలినాగరాజు, జిల్లా కౌన్సిలర్స్ యం.సుధాకర్, హనుమంతు, రమేష్, రామన్న, తెనాలి రామకృష్ణుడు రామదాసు, బాలరాజు, లింగమూర్తి, అబ్దుల్ రహేమాన్, లచ్చప్ప, సత్యన్న, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

**మంత్రాలయం :** యుటియఫ్ మండల కార్యదర్శి గురుస్వామి మాట్లాడారు. యుటియఫ్ నాయకులు రవికుమార్, ప్రేమ్ కుమార్, నాగరాజు, భీమేషు, పాపయ్య, పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కడప

### సిపిఎస్ రద్దు చేసే వరకు పోరాడుతాం

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ప్రదేశం ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో సిపిఎస్ రద్దు చేయాలని ఉపాధ్యాయుల పై ప్రభుత్వ నిర్బంధాన్ని ఆపాలని రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు కడప మండల శాఖ ఈరోజు నిరసన కార్యక్రమం చేపట్టి తాసిల్దార్ శివరామి రెడ్డి మరియు డిప్యూటీ తాసిల్దార్లకు వినతి పత్రం అందజేశారు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి లక్ష్మీరాజా, జిల్లా దావుద్దీన్ నగర శాఖ ప్రధాన కార్యదర్శి కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం

### వనరుల కేంద్రంలో ఉపాధ్యాయుల శాంతియుత నిరసన

బొమ్మనహాల్ (బిఐఎన్ఐసి): యు.టి.యఫ్ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు 01-సెప్టెంబర్-2022 బొమ్మనహాల్ మండల వనరుల కేంద్రం వద్ద ఉపాధ్యాయులు శాంతియుతంగా నిరసన చేపట్టి ఎం.ఇ.ఓ.కు వినతిపత్రం సమర్పించారు.

ఎపియుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే చాలా యాప్‌లను రద్దు చేయడం వల్ల ఉపాధ్యాయులందరికీ బోధనకు తగిన సమయం లభిస్తుందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎపియుటిఎఫ్ మండల కార్యదర్శి ఆంజనేయులు, మండల ఉపాధ్యక్షులు వాణిశ్రీ, సాయిలీల, చంద్రశేఖర్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

**అంధులైన ఉద్యోగులకు శాఖాపరమైన పరీక్షనుండి మినహాయింపు**

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

Public Services - Promotion to the higher posts - Visually Challenged Employees - Passing of Departmental Tests for promotion to next higher categories - Extension of time for one more year allowed as a last chance - Orders - Issued.

**GENERAL ADMINISTRATION (SER.C) DEPARTMENT**

**G.O.Ms.No.87** **Dt.02.09.2022**

Read the following:

1. G.O.Ms.No.748, Genl. Admn. (Ser.C) Dept.,Dt.29.12.2008
2. G.O.Ms.No.193, Genl. Admn. (Ser.C) Dept.,Dt.28.05.2014

*****

In the GO first read above, orders were issued, allowing five (5) years time to acquire the qualification of Tests prescribed under the rules for Visually Challenged Employees, who were otherwise qualified for promotion, subject to acquiring the qualification of such tests within a period of five years from the date of promotion, During the time, the books and codes shall be prepared and made available in Braille Script and preparation of books and codes in Braille Script for pasing of test shall be reviewed after a period of five years.

2. In the G.O. second read above, orders were issued, extending another 5 (five) years time to acquire the qualification of Tests prescribed under the rules by the Visually Challenged Employees, who have not passed the tests prescribed under the rules but otherwise qualified for promotion, subject to acquiring the qualification of such tests within a period of five years from the date of promotion. During the time, the books and codes shall be prepared and made available in Braille Script and the preparation of Books and Codes in Braille Script for passing of tests shall be reviewed after a period of five years. It was further ordered that those visually challenged employees, promoted under said G.O.Ms.No.748, General Administration (Ser.C) Departmen,t dated:29.12.2008shall be eligible for increments, service regularization, and also eligible for automatic advancement scheme routinely granted at spells of 6,12,18 and 24 years service and all other financial benefits, as available to any other employee who got promotion by virtue of G.O.Ms.No.748, G.A.(Ser.C) Department, dated 29.12.2008.
3. Government after careful examination, hereby extend another one year time to acquire the qualification of Tests prescribed under the rules by the Visually Challenged Employees as a last chance. It is further ordered that those visually challenged employees, promoted under said G.O.Ms.No.748, G.A. (Ser.C) Department, dated 29-12-2008 and G.O.Ms.No.193, General Administration (Ser.C) Department, dated 28-05- 2014 will be eligible for increments, service regularization and also eligible for automatic advancement scheme routinely granted at spells of 6,12,18 and 24 years service and all other fnancial benefts, as available to any other employee who got promotion by virtue of G.O.Ms.No.748, G.A.(Ser.C) Departmen,t dated 29-12-2008 and G.O.Ms.No.193, G.A. (Ser.C) Departmen,t dated 28-05-2014.
4. The following Notification will be published in the Andhra Pradesh Gazettee:

**<u>NOTIFICATION</u>**

In exercise of the powers conferred by the proviso to article 309 of the Constitution of India and of all other powers hereunto enabling, the Governor of Andhra Pradesh hereby makes the following Ad-hoc rule, namely:-

**<u>Ad-hoc Rule</u>**

Notwithstanding anything contained in the Andhra Pradesh State and Subordinate Service Rules or the Special Rules governing the post, the Visually Challenged Employees who have not passed the tests prescribed under the rules but otherwise qualified for promotion may be promoted to the post subject to acquiring the qualification of such tests within a period of one year from the date of promotion and during this time, the books and codes shall be prepared and made available in Braille Script. The preparation of books and codes in Braille Script for passing of tests shall be reviewed after a period of one year. Such employees now to be promoted in pursuance to this order will be eligible for all the benefits stated in para-3 above.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**H.ARUN KUMAR**

SECRETARY TO GOVERNMENT (SER & HRM)

***

**రెండవ ఎంఇఓ పోస్టు మంజూరు ఉత్తర్వులు**

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

School Education - Creation of (i) 13 MEO-I posts and (ii) 679 MEO-II posts for effective monitoring of the academic and non academic activities in School Education Department - Orders - Issued.

**SCHOOL EDUCATION (SERVICES.I) DEPARTMENT**

**G.O.Ms.No: 154** **Dated: 16.09.2022**

**Read the following:**

1. From the DSE, D.O.Lr.Rc.No.ESE02-12021/112/2018-EST.2-CSE, Dated: 23.06.2021.
2. From the DSE, Lr.Rc.No.ESE02-12021/112/2018-EST2-CSE, Dated: 23.09.2021.
3. From CSE, e-office file Computer No.1438516.
4. U.O.No.291/2022, GA (Cab) Dept., dated: 14.09.2022, along with Cabinet Resolution No.291/2022, dated: 14.09.2022.

*****

**ORDER:**

In the references 1st to 3rd read above, the Commissioner of School Education has reported that, the Government is giving high priority to School Education with a vision to create best infrastructure and qualitative in education sector by developing the Education value chain and improving academic standards. Previously, the workload on the Manda! Educational Officers is limited as there were only a limited number of schools and limited number of programmes and the MEO could focus equally both on the Academics and the Administration. But, now due to a large number of programmes are being implemented in the School Education department and increased number of schools, the workload on the MEO, the first field level officer, has increased enormously and the MEO could neither focus on the Academics nor on the Administration. Therefore, it is very much essential to have one Mandal Educational Officer for looking after the academics exclusively and one Mandal Educational Officer to look after the administration and monitoring of the schemes to meet the requirements of the improved Learning outcomes in the students. To give effect and to cope up with the rapid administrative and academic reforms introduced in School Education Dept., revamping and the revisiting of the monitoring system at the field level is essential.

2. Accordingly, the Commissioner of School Education has submitted proposal to create (679) MEO-II posts mainstreaming with newly formulated Mandals, purely for monitoring of the academic and non-academic activities and to create additional 13 posts of MEO-I in addition to the existing (666) sanctioned posts, duly bringing them to the coterminous and bridging with new establishment of Educational Mandals on par with Revenue Mandals.
3. Government, after careful examination of the matter, hereby accord permission for creation of (i) 13 MEO-I posts and (ii) 679 MEOII posts at annexure-I for effective monitoring of the academic and non-academic activities, duly suppressing the (1145) vacant Craft /Art/ Drawing teacher posts at annexure-II appended to this order, subject to issue of the detailed orders duly mentioning the work distribution between MEO-I and MEO-II posts and filling up the posts after framing the service rules of MEO-II post and also modifying the existing MEO post as MEO-I in their service rules.
4. The Commissioner of School Education, shall take further necessary action accordingly, in the matter.
5. This order issues with the concurrence of the Finance (HR.II) Department, vide their U.O.No.1472708/HR.II/FIN0l-HR0MISC/137 /2021, dated: 16.09.2022.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**B. RAJSEKHAR, IAS**

SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

*****

**ANNEXURE – I**

(to G.O.Ms.No.154, School Education (SER.I) Department, Dated:16.09.2022.)

**Creation of MEO-I and MEO-II posts:**

| S. No | Designation | Scale of Pay | Number of Posts |
|---|---|---|---|
| 1 | MEO-I | 54,060 – 1,40,540 | 13 |
| 2 | MEO-II | 54,060 – 1,40,540 | 679 |
| Total | | | **692** |

**ANNEXURE – II**

(to G.O.Ms.No.154, School Education (SER.I) Department, Dated.16.09.2022.)

**Suppression of (1145) vacant Craft/Art/Drawing teacher posts in the 13 erst while Districts:**

| S. No | District | Craft | Art/Drawing/ Sewing/ Resource | Music | Total posts suppressed |
|---|---|---|---|---|---|
| 1 | Srikakulam | 4 | 0 | 0 | 4 |
| 2 | Vizianagaram | 63 | 44 | 5 | 112 |
| 3 | Visakhapatnam | 0 | 0 | 0 | 0 |
| 4 | East Godavari | 80 | 102 | 8 | 190 |
| 5 | West Godavari | 126 | 78 | 5 | 209 |
| 6 | Krishna | 0 | 0 | 0 | 0 |
| 7 | Guntur | 102 | 67 | 4 | 173 |
| 8 | Prakasam | 0 | 66 | 6 | 72 |
| 9 | SPSR Nellore | 35 | 80 | 2 | 117 |
| 10 | Chittoor | 20 | 105 | 9 | 134 |
| 11 | YSR Kapada | 0 | 0 | 0 | 0 |
| 12 | Ananthapuramu | 0 | 0 | 0 | 0 |
| 13 | Kurnool | 56 | 64 | 14 | 134 |
| **Total** | | **486** | **606** | **53** | **1145** |

**B. RAJSEKHAR, IAS**
**SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT**

## 2022 వేతన స్కేళ్లలో కుటుంబ పెన్షన్ అమలు గురించి

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**FINANCE (HR.Ill - PENSION,GPF) DEPARTMENT**
**Cir.Memo. No: 1658468FIN01-HR0MISC/2/2022-HR-III, Dt :23/06/2022**

**Sub:-** Pensions- Implementation of RPS 2022- Applicability of the revised period for Enhanced Family Pension- Clarification on effective date - Regarding

**Ref:**
1. Letter No. Fin02-18069/4/2022-HSEC-DTA, received from DTA dated 11/02/2022.
2. File received from DTA with No: FIN02-14060/18/2022-D SEC-DTA (Computer No: 1650003 )dt. 23.02.2022.
3. G.O.Ms.No. 02, Fin (HR.11I-Pension,GPF) Department, dt. 17.01.2022

The attention is invited on the subject and references cited.

2. The Director of Treasuries and Accounts in the references 1st & 2nd cited has stated that regarding the revised period of Enhance Family Pension orders have been issued vide G.O. 3rd cited but expressed that there is ambiguity on applicability and on effective date and _requested to iss11P. clarification on the matter.

3. In *G.d* rvts.~cr.2·Finance(HR.Tn-Pension,lGPf) 1.Jept, TJt:17.61.2022 following orders have been issued regarding Enhance Family Pension:

“ ***If a government servant dies while in service , the enhanced family pension is to be paid* to *his dependants for a period up to 10years* or *up to the date on which he/ she would have attained the age of* 67 *yrs , had he/she survived, whichever is earlier. In case of death after* retirement *the enhanced family pension should be payable for a period of (7) years* or *up to the date on which he /she would have attained the age of* 67 *years , had he/she survived, whichever is earlier”***

4. After careful examination of the matter hereby clarified that the effective date for applicability of revised period for enhanced family pension to be paid to the dependents as laid down in G.O.Ms.No.2, Fin(HR.1111, Pen.& GPF) Dept. dt. 17.01.2022 in the event of death of an employee while in service/ as a Service Pensioner is on or after the effective date of the PRC i.e, 01.07.2018.

**Shashi Bhushan Kumar I AS**
Principal Secretary To Government

***

## ౩౦ సం॥ల ఇంక్రిమెంట్‌పై వివరణ

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**DIRECTORATE OF TREASURIES AND ACCOUNTS**

| From: | To: |
|---|---|
| The Director of Treasuries | Sri.K.Narasimha Redda, |
| and Accounts, CBlock, | MLC STU Bhavan, |
| 2nd floor, Anaaneaa Toeers, | #14-13-11,Kutumba Rao St, |
| Ibrahimpatnam, AP, | Hanumanpeta, |
| Viaaaaeada – 521 456 | AP, Viaaaaeada -520 003 |

**Lr.No: FIN02-18069/65/2022-H SEC-DTA Dt:02/09/2022**

**Sub:** PS - T&A Department - Automatic Advancement Scheme - SPP IIB (30 aears Service) - Clarifcation on sanction of additional increment to the teachers and emploaees eho have completed 30 aears of service in the same cadre before and after 01.07.2018 under RPS 2022 - Clarifcation issued - Reg.

**Ref:**
1. Cir.Memo.No.020091/125/PC.II/2011, Finance Dept, dated 17.08.2011
2. G.O.Ms.No. 1, Finance department, dated 17.01.2022.
3. Your letter Lr.No.369/2022 dated.29.07.2022.

****

In response to the letter 3rd cited, it is requested to act as per the instructions issued vide references 1st and 2nd cited.
This is for information.

Yours faithfulla,
**Gvs Tirupathi Raju**
for Director of Treasuries and Accounts

***

## మధ్యాహ్న భోజనం పథకం రేట్ల పెంపుదల

**PROCEEDINGS OF THE DIRECTOR, MID DAY MEALS AND SCHOOL SANITATION, ANDHRA PRADESH**
**Present:: Sri.B.M.Diwan Mydeen, I.F.S.**

**Rc.No.1836925/2022-MDM-CSE Dt.16/09/2022**

**Sub: SE Dept., - PM POSHAN- Jagananna Gorumudda(JGM) (Mid Day Meal(MDM))** - Revision of Cooking costs provided to the Cooks of all Schools in the State under Jagananna Gorumudda (PM POSHAN) - Orders - Issued - Reg.

**Ref:**
l. Govt., Memo.No.ESE0l-SEDN0CSE/1206/2022/ PROG-I, dt.31.08.2022.
2. This office e-file No.ESE02-27/8/2022-MDM-CSE, dt.11.09.2022.
3. Govt., Memo.No.1836925/Prog.l/2022, dt.11.09.2022.

***

**ORDER:-**

The attention of the all Regional Joint Directors of School Education and the District Educational Officers in the state are invited to the above subject and informed that the Government of Andhra Pradesh have issued orders in the reference 3rd cited duly revising the cooking costs provided to the Cooks of all Schools in the is as follows under Jagananna Gorumudda(Mid Day Meal):-

i. **@Rs 5.88 per Student** instead of the present cost of @Rs 5.40 per student for Primary School students and;

ii. **@Rs.8.57 per student** instead of the present cooking cost of @Rs.7.85 per student to Upper Primary/ High School students.

The above revision of cost will come into force with effect from **01.09.2022.**

In view of the above, all the Regional Joint Directors of School Education and District Educational Officers in the State are hereby informed that the revised cooking cost is to be provided to the Cooks of all Schools in the State w.e.f., 01.09.2022 as follows:-

i. **@Rs 5.88 per Student** instead of the present cost of @Rs 5.40 per student for Primary school students and;

ii. **@Rs.8.57 per student** instead of the present cooking cost of @Rs.7.85 per student to Upper Primary/ High School students.

Therefore, it is informed that the additional cooking cost of **@Rs.0.48 paise** per student for Primary classes Students and **@Rs.0.72 paise** per student for Upper Primary/High schools shall be utilized under the HoA of Addi. Menu charges until further orders.

All the Regional Joint Directors of School Education(RJDSEs) and the District Educational Officers (DEOs) in the State are requested to utilize and process bills **@Rs.0.48 paise** per student for Primary School Students and **@Rs.0.72 paise** per student for Upper Primary/ High school Students **w.e.f., 01.09.2022** under the HoA of Addi. Menu charges. Care is to be taken while generating bills under Addi. Menu charges of Jagannana Gorumudda(MDM) scheme.

The receipt of this order shall be acknowledged.

**B Mohamed Diwan Mydeen**
Ifs DIRECTOR
MID DAY MEAL & 55

***

# రాష్ట్ర కార్యవర్గం



యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు




యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్




ఏలూరు కార్యవర్గంలో ఎమ్మెల్సీ సాబ్జీ




సిపిఎస్ రద్దుకై అరుకులో నిరసన

# సిపిఎస్ రద్దుకై మండల కేంద్రాలలో యుటియఫ్ నిరసనలు



మంగళగిరి



కర్నూలు



విశాఖపట్నం



గుంటూరు



ఎమ్మిగనూరు




శ్రీకాకుళం

RNI : APMUL00457 VOL - 3 ISSUE - 09 KRISHNA/VIJAYAWADA PAGES - 28 Date of Pub: 19/09/2022 Date of Posting : 23,24/09/2022 Licence No.D/VJ/159/2021-23

## మున్సిపల్ టీచర్ల రాష్ట్ర స్థాయి సదస్సు


పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు


యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు


యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్


జెడి రామలింగం

## ఎస్‌టిఎఫ్ఐ సంతకాల సేకరణ


గుంటూరులో


కడప


కడప జిల్లాలో పాఠశాలల సందర్శనలో ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు పి.బాబురెడ్డి


గుంటూరు జిల్లా సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు


ఎస్ఎస్‌సి మోడల్ టెస్ట్ పేపర్ల రచయితల అభినందన

TO

______________________________

______________________________

______________________________